Sweken IT Solutions
WE ARE HIRING !!
POWER BI SPECIALIST
DATA ANALYST
INTERESTED CANDITATES PLEASE SEND YOUR RESUME TO
MAIL: careers@sweken.com
PH: 9100986585

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit : www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళంలో అన్ని జిల్లాలకు విలేఖరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్ : 7013785256, 9959867303

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 177 విశాఖపట్నం, 25 ఏప్రిల్ 2025 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఉగ్రవాదులకు ఊహించని శిక్ష విధిస్తాం

### పహల్గాం ఘటనపై మోదీ స్ట్రాంగ్ వార్నింగ్



**పట్నా:** ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధాని) పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాం)లో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళు లర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి

(మిగతా 2లో)

## దేశమంతా సమైక్యంగా నిలబడాలి

### విశాఖలో చంద్రమౌళి భౌతికకాయం వద్ద నివాళి అర్పిస్తున్న సీఎం చంద్రబాబు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** 'దేశానికి ఎంతో కీలకమైన కశ్మీర్‌లో ఇటీవల ఎన్నికలు నిర్వహించి, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించి గత మూడేళ్లుగా ప్రశాంత వాతావరణంలో అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. అలాంటి సమయంలో ఉగ్రదాడి జరగడం చాలా బాధాకరం. దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ దీన్ని తీవ్రంగా ఖండించాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పహల్గాంలో ఉగ్ర దాడిలో మృతి చెందిన విశాఖ వాసి చంద్రమౌళి మృతదేహాన్ని బుధవారం రాత్రి అధికారులు విశాఖ విమానాశ్రయానికి తీసుకువచ్చారు.

(మిగతా 2లో)

## గత ప్రభుత్వం పంచాయతీ నిధులన్నీ నిర్వీర్యం చేసింది: పవన్ కల్యాణ్



**అమరావతి, (విశాఖ సమాచారమ్):–** గ్రామ పంచాయతీల నిధులన్నీ గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ విమర్శించారు. బిల్లులు రాకపోయినా పనులు చేసిన గుత్తేదారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని సి.కె. కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో పవన్ పాల్గొని మాట్లాడారు. "పంచాయతీరాజ్ శాఖను ఇష్టంగా తీసుకున్నా. గ్రామాలు స్వయం ప్రతిపత్తి సంస్థలుగా ఎదగాలి. పల్లెల్లో ఉండటమంటే ఇష్టం.. కానీ కుదరలేదు. అధికారులు కృషితో గ్రామాల్లో వేగవంతమైన అభివృద్ధి సాగుతోంది. గతంలో చాలా తండాల్లో పర్యటించా.. అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. చిన్న పైరవీలు చేసినా చర్యలు తప్పవు" అని పవన్‌కల్యాణ్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి ఈ సందర్భంగా సంతాపం ప్రకటించారు.

## వీసాల రద్దు ఆపండి: అమెరికాలో భారతీయ విద్యార్థులకు ఊరట



**అమెరికా:** అమెరికాలో ట్రంప్ కార్యవర్గం 133 మంది విద్యార్థులకు నిలిపేసిన ఎస్ఈవీఐఎస్ (స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్)ను న్యాయస్థానం పునరుద్ధరించింది. దీనిలో అధిక మంది భారత్‌కు చెందినవారున్నారు. అమెరికా విదేశాంగశాఖ వీరి వీసాలను రద్దు చేయడంతోపాటు ఎస్ఈవీఐఎస్‌ను టెర్మినేట్ చేయడంపై వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

మరోవైపు అక్కడి ప్రభుత్వ ఏజెన్సీల వాదన భిన్నంగా ఉంది. ఈ విద్యార్థులు పలు సందర్భాల్లో లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల దృష్టిలోపడ్డారని చెబుతున్నాయి. ఈనేపథ్యంలో తాము తాత్కాలికంగా అడ్డుకొనేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు చెబుతున్నాయి. కానీ, ఈ విద్యార్థులకు ఎటువంటి నేర చరిత్ర లేదు.

ఇక ఇమిగ్రేషన్ లాయర్లు మాత్రం ప్రభుత్వ నిర్ణయం సరికాదని పేర్కొంటున్నారు. విద్యార్థులు ఏ తీవ్ర నేరాలు చేయకపోయినా.. వారి లీగల్ స్టేటస్‌లను తొలగించారన్నారు. 'క్యాచ్ అండ్ రివోక్' పేరిట అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో

(మిగతా 2లో)

## పహల్గాం మృతులకు వైఎస్ జగన్ నివాళి




గుంటూరు, : పహల్గాం ఉగ్రదాడి మృతులకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి) నివాళులర్పించారు. గురువారం పలు జిల్లాల స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో ఆయన తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ భేటీకి ముందు ఆయన మృతుల కుటుంబాలకు సంతాపం తెలపడంతో పాటు నివాళులర్పించారు.

సమావేశం ప్రారంభంలో.. జమ్ము కశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన ఆటవిక దాడిలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. మౌనం పాటించి నివాళులర్పించి సమావేశం ప్రారంభించారు. ఈ భేటీలో వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు, తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపాలిటీలు, అనంతపురం జిల్లా కంబదూరు, తిరుపతి రూరల్ వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంతకుముందు.. పహల్గాం ఉగ్రదాడిని ఖండించిన వైఎస్ జగన్.. ఇద్దరు ఏపీ వాసులు మృతి

(మిగతా 2లో)

## ముగిసిన జె.డి.వాన్స్ భారత్ పర్యటన



**న్యూఢిల్లీ :** అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ భారత్ పర్యటన ముగిసింది. జె.డి. వాన్స్ తన భార్య, ముగ్గురు పిల్లలు గురువారం జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో వాషింగ్టన్‌కు బయలుదేరినట్లు అధికారులు గురువారం తెలిపారు. సోమవారం రాత్రి వాన్స్ కుటుంబం ఢిల్లీ నుండి జైపూర్ చేరుకుంది. మంగళవారం రాజస్థాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో దౌత్యవేత్తలు, మేధావులను ఉద్దేశించి అమెరికా– భారత్ సంబంధాలపై ప్రసంగించారు. అంతకు ముందు ఆయన కుటుంబసమేతంతగా అంబర్ కోటను సందర్శించారు. జైపూర్ చేరుకోవడానికి ముందు బుధవారం ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను కూడా సందర్శించారు. వాన్స్ సోమవారం ఢిల్లీలోని అక్షర్‌ధామ్ ఆలయ సందర్శనతో తన భారత పర్యటనను ప్రారంభించిన సంగతి తెలిసిందే. అంతరం ప్రధాని మోడీతో సమావేశమయ్యారు.

## పరిశ్రమలు నెలకొల్పే ఔత్సాహికులకు పూర్తి సహకారం

### డీఐఈపీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే పారిశ్రామిక ఔత్సాహికులకు అన్ని విధాలుగా పూర్తి సహకారం అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఇప్పటికే నడుస్తున్న పారిశ్రామిక కేంద్రాల్లో సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, అక్కడ నుంచి వచ్చే వినతులపై వేగంగా స్పందించి చర్యలు చేపట్టాలని సూచించారు. గురువారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన జిల్లా ఇండస్ట్రియల్ ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశంలో ఆయన పలు అంశాలపై చర్చించారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే వారికి అధికారులు సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా సూచించారు. 2025–26 వార్షిక ప్రణాళిక కను దృష్టిలో పెట్టుకొని ఔత్సాహికులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, వీలైనన్ని పారిశ్రామిక యూనిట్లు నెలకొల్పాలని పేర్కొన్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలపై కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆరా తీశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు అనువైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో అధికారులు పనిచేయాలని సూచించారు. వనరులను సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గాజువాక, ఆటోనగర్ వద్ద గల రోడ్ ఓవర్ బ్రిడ్జి(ఆర్.వో.బి.), పెదగంట్యాడ, అగనంపూడి, ఆటోనగర్లలో ఫ్లాట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, పీఎం విశ్వకర్మ యోజన పథకం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన ఆయన పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

(మిగతా 2లో)

## రూ.10 లక్షల చెక్కు అందజేత

### బాధిత కుటుంబీకులను పరామర్శించిన ఇన్చార్జి మంత్రి స్వామి, ఎంపీ భరత్, ఎమ్మెల్యే వెలగపూడి, వీఎంఆర్డీఏ ఛైర్మన్, జేసీ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన విశాఖ వాసి చంద్రమౌళి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా అందజేసింది. గురువారం విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, ఎంపీ ఎం. శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ విశాఖ పాండురంగాపురంలోని చంద్రమౌళి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఉగ్రదాడి దేశం మెత్తాన్ని విషాదంలో నింపిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాడిలో ఎందరో

(మిగతా 2లో)

## లగ్జరీ బస్సు ఢీకొని మహిళ మృతి!

### మరొకరికి తీవ్ర గాయాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** ద్విచక్ర వాహనంపై వెళ్తూ రోడ్డు దాటుతున్న వారిని ఆర్టీసీకి చెందిన లగ్జరీ బస్సు ఢీకొనడంతో, సంఘటనా స్థలము లో నే ఒక మహిళ మృతి చెందగా మరొక మహిళ కు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే, కంచరపాలెం సమీపానగల బర్మా క్యాంపునకు చెందిన నిమిడిపల్లి మేరీ (62), ఆమె కుమార్తె సుధారాణి (40) ఏ.పీ.31ఇ.జే.9156 నెంబర్ స్కూటీ పై గురువారం వేకువ జామున కంచరపాలెం లో ఉన్నచర్చికి వెళ్లారు. చర్చి నుండి ఉదయం 5 గంటలకు వారు నివాసం ఉంటున్న బర్మా క్యాంపు వెళ్లేందుకు వస్తుండగా, ఊర్వశి జంక్షన్ ఎదురుగా జాతీయ రహదారి పై రోడ్డు దాటుతుండగా ఎన్.ఏ.డి. వైపు నుండి తాటిచెట్ల పాలెం వైపు వస్తున్న , విజయవాడ ఆర్టీసీ డిపోకు చెందినఇందిర లగ్జరీ బస్సు వారిని ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న మేరీ సంఘటన స్థలంలోనే మృతి చెందగా, వాహనం నడుపుతున్న మృతురాలి కుమార్తె సుధారాణి కి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సమీపంలో ఉన్న స్థానికులు గాయపాలైన సుధారాణిని ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న కంచరపాలెం ట్రాఫిక్ సి.ఐ. దాశరధి, ట్రాఫిక్ ఏ.ఎస్.ఐ. సూర్య ప్రకాశరావు తమ సిబ్బందితో తక్షణమే సంఘటన స్థలాన్ని చేరుకుని ట్రాఫిక్ ను క్రమబద్ధీకరణ చేసి, బస్సు డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. మృతు రాలి వివరాలు సేకరించి వారి కుటుంబ సభ్యులకు తెలియజేసిన పోలీసులు పోస్ట్ మార్టం కోసం మృతదేహాన్ని కే.జీ.హెచ్ కు తరలించారు. ఇదిఇలా ఉండగా విజయవాడ నుండి పార్వతీపురం వెళ్ళవలసిన ఇందిరా బస్సు అతి వేగంతో రావడమే ఈ ప్రమాదానికి కారణమని స్థానికులు తెలియజేస్తున్నారు. ఈ కేసును కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ మంత్రి విడుదల రజనికి షాక్

### హైదరాబాద్‌లో మరిది గోపీ అరెస్టు
### విశాఖ ఎయిర్ పోర్టులో రజని అడ్డగింత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** మాజీమంత్రి విడదల రజిని మరిది విడదల గోపీని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని విప్రో సర్కిల్ వద్ద గురువారం తెల్లవారుజామున ఏసీబీ అధికారులు గోపిని అరెస్ట్ చేసి గచ్చిబౌలి స్టేషన్‌కు తరలించారు. అక్కడి నుంచి ఆయన్ను విజయవాడ తరలించారు. వైసీపీ పాలన హయాంలో పల్నాడు జిల్లా యడ్లపాడులోని శ్రీ లక్ష్మీ స్టోన్ క్రషన్ నిర్వాహకులను బెదిరించి రూ.2. 20 కోట్లు వసూలు చేశారనే ఆరోపణల నేపథ్యంలో మాజీమంత్రి విడదల రజనితోపాటు ఆమె మరిది గోపిపైనా కేసు నమోదైంది. వీరికి సహకరించిన ఐసీఎస్ అధికారి జాషువా సహా మాజీ మంత్రి రజని పీఏ రామకృష్ణపైనా కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం మాజీమంత్రి రజనీతోపాటు ఆమె మరిది గోపి హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్

(మిగతా 2లో)

## నిఘా వైఫల్యం, భద్రతా లోపంపై విశ్లేషణ చేపట్టాలి




**న్యూఢిల్లీ :** జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడిఉగ్రవాద దాడిని కాంగ్రెస్ ఖండించింది. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ ఘటనలో నిఘా వైఫల్యం, భద్రతాలోపంపై దర్యాప్తు చేపట్టాలని కాంగ్రెస్ పేర్కొంది. ఈ ఘటనను వినియోగించుకుంటూ మత ఘర్షణలు వ్యాప్తి చేస్తున్న బిజెపిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని పేర్కొంది. పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది పర్యాటకులు మరణించగా, పలువురు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే.

గురువారం న్యూ ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సమావేశమైంది. ఈ దాడిని ఖండిస్తూ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ నేత కె.సి. వేణుగోపాల్ హాజరయ్యారు.

పాకిస్తాన్ చేసిన పిరికి, ప్రణాళికాబద్ధమైన ఉగ్ర చర్య మన గణతంత్ర విలువలపై ప్రత్యక్ష దాడి . దేశవ్యాప్తంగా భావోద్వేగాలను రెచ్చగొట్టడానికి హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారు. అని సిడబ్ల్యుసి తీర్మానం పేర్కొంది. ఈ ఘటనను బిజెపి అధికారిక మరియు పరోక్ష మార్గాల (సోషల్‌మీడియా) ద్వారా అసమ్మతి, అపనమ్మకం, మత ఘర్షణలు వ్యాపించేందుకు వినియోగించుకుంటోందని మండిపడింది. ఈ రెచ్చగొట్టే చర్యల దృష్ట్యా ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది.

"పహల్గాం అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ప్రాంతం. ఇక్కడ మూడంచెల భద్రత ఉంటుంది. కేంద్ర హోంశాఖ పరిధిలోని కేంద్ర పాలిత ప్రాంతంలో ఇటువంటి దాడికి దారితీసిన నిఘా వైఫల్యం, భద్రతా

(మిగతా 2లో)

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఉగ్రవాదులకు ఊహించని శిక్ష విధిస్తాం

ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. "ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం" అని మోదీ అన్నారు.

"పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా. బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారు" అని ప్రధాని గట్టిగా హెచ్చరించారు.

ఈసందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. "మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలు కొట్టలేరు. ఉగ్రవాదానికి శిక్ష తప్పదు" అని మోదీ స్పష్టం చేశారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు నరమేధానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

### దేశమంతా సమైక్యంగా నిలబడాలి

చంద్రబాబు అక్కడికి చేరుకొని నివాళులర్పించారు. ఉగ్రమూకల దాడిలో మృతి చెందిన చంద్రమౌళి, కావలికి చెందిన మధుసూదనరావు చిత్రపటాలతో నిర్వహించిన శాంతి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

భారత్‌ను ఏమీ చేయలేరు: 'ఉగ్రమూకల దాడి షాక్‌కు గురి చేసింది. విహారానికి వెళ్లిన పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరపడం తీవ్ర విషాదకరం. చంద్రమౌళితో పాటు వెళ్లిన ప్రత్యక్షసాక్షి శశిధర్ చెప్పినదాన్ని బట్టి చూస్తే ఉగ్రవాదులు అనాగరికంగా, మానవత్వం లేకుండా ప్రవర్తించినట్లు తెలుస్తోంది. ఆడవాళ్లను వదిలిపెట్టి మగవారినే కాల్చడం చూస్తే ప్రణాళిక ప్రకారం చేసినట్లు అర్థమవుతుంది' అన్నారు. 'దేశంలో సుస్థిర ప్రభుత్వం, సమర్థ నాయకత్వం ఉంది. ఇలాంటి టెర్రరిస్టులు భారత్‌ను ఏమీ చేయలేరు. ఈ తరహా ఘటనలతో అలజడి రేపాలని చూడటం వాళ్ల అవివేకం. క్లిష్టపరిస్థితులు వచ్చినప్పుడు దేశమంతా సమైక్యంగా నిలబడాలి. అందరం మోదీ నాయకత్వంలో కేంద్రం చేసే ప్రతి కార్యక్రమానికీ సంఘీభావం తెలియజేయాలి. దేశ సమగ్రత, సుస్థిరతను దెబ్బతీసేందుకు ఎలాంటి వ్యక్తులు, శక్తులు ప్రయత్నించినా దాన్ని దీటుగా ఎదుర్కొంటామని సమాధానం చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంది' అని చంద్రబాబు పేర్కొన్నారు.

### వీసాల రద్దు ఆపండి: అమెరికాలో భారతీయ విద్యార్థులకు ఊరట

విద్యార్థి వీసా ఉన్నవారి పరిస్థితిని ఏఐ టూల్స్‌తో సమీక్షిస్తారు. చివరికి వారి సోషల్ మీడియాను కూడా పరిశీలిస్తారు. ఈ ప్రోగ్రామ్ కింద దాదాపు 300 మంది విద్యార్థుల వీసాలు రద్దయ్యాయి. వీరిలో సగం మంది భారతీయులు, చైనీయులు, నేపాలీలు, దక్షిణ కొరియా, బంగ్లాదేశ్ వాసులున్నారు.

తాజాగా ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటి చాలా చిన్న కారణాలతోనే విద్యార్థి వీసాలను రద్దు చేస్తున్నారని అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ పేర్కొంది. ఒక విద్యార్థిపై గృహహింస కేసు నమోదైందని వీసా రద్దు చేశారు. తాజాగా రద్దైన 327 మందిలో కేవలం ఇద్దరు మాత్రమే స్వల్ప రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అసలు అమెరికా విదేశాంగ శాఖ వీసాలను రద్దు చేయడానికి సరైన నిబంధనలు కూడా లేవని లాయర్లు పేర్కొంటున్నారు.

### పహల్గాం మృతులకు వైఎస్ జగన్ నివాళి

చెందడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారాయన. ఈ క్రమంలో.. వైఎస్ జగన్ ఆదేశాల మేరకు ఉగ్రదాడిని ఖండిస్తూ.. బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించాయి కూడా.

### పరిశ్రమలు నెలకొల్పే ఔత్సాహికులకు పూర్తి సహకారం

నిర్మాణాలకు, పరిశ్రమల నిర్వహణకు అవసరమైన నీటి వనరులను సమకూర్చాలని, సొసైటీ భవనాల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. భూ సేకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ అంశాల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎంఎస్ఎంఈ సెక్టార్ల ఏర్పాటులో చురుగ్గా వ్యవహరించాలన్నారు. కోర్టు కేసులు, విజిలెన్స్ కేసుల విషయంలో సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్రమణల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో భాగంగా ఐలా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు ఆటోనగర్, ఐటీ హిల్స్ వద్ద కావల్సిన సదుపాయాలపై, అన్ని రకాల సమావేశాలకు, సభలకు ఉపయోగపడే విధంగా పెద్ద హాలు నిర్మాణంపై కలెక్టరుకు నివేదించారు.

సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం వి. ఆదిశేషు, నాబార్డ్ డెవలప్మెంట్ మేనేజర్ బసంత్ కుమార్, పలు పరిశ్రమల నిర్వాహకులు, ఐలా ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రూ.10 లక్షల చెక్కు అందజేత

అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా విశాఖ వచ్చి చంద్రమౌళి కుటుంబానికి అండగా నిలచారని గుర్తు చేసుకుంటూ ఉగ్రదాడుల్లో మరణించిన వారికి యావత్ దేశం అండగా నిలుస్తుందని మంత్రి స్వామి ఈ సందర్భంగా అన్నారు.

### మాజీ మంత్రి విడుదల రజనికి షాక్

హైకోర్టులో విచారణ దశలో ఉండగానే ఏసీబీ అధికారులు గోపిని హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. ఈ కేసు కొట్టివేయాలంటూ విజిలెన్స్ అధికారి జాషువా సైతం క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ సైతం విచారణ దశలోనే ఉంది. ఈ కేసులో సహ నిందితురాలిగా ఉన్న విడదల రజనీ విదేశాలకు వెళ్లకుండా రెడ్ అలర్ట్ జారీ చేశారు. ప్రస్తుతం ఆమెను విశాఖపట్నం ఎయిర్ పోర్టులో నిర్బంధించినట్టు సమాచారం.

### నిఘా వైఫల్యం, భద్రతా లోపంపై విశ్లేషణ చేపట్టాలి

లోపాలపై సమగ్ర విశ్లేషణ నిర్వహించడం అత్యవసరం. విస్తృత ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ ప్రశ్నలను లేవనెత్తాల్సి వుంది. దారుణంగా జీవితాలను నాశనం చేసిన కుటుంబాలకు నిజంగా న్యాయం జరిగే ఏకైక మార్గం ఇదే " అని తీర్మానంలో పేర్కొంది. భారతదేశ సమగ్రతను నిలబెట్టేందుకు, పర్యాటకులను రక్షించడానికి నిస్వార్థంగా ప్రయత్నించి అమరులైన స్థానిక గుర్రపుస్వారీ వ్యక్తి, టూరిస్ట్ గైడ్‌లకు సిడబ్ల్యుసి నివాళులర్పించింది.

## ఘనంగా ఐకానికా సిటీ ఆఫ్ గోల్డ్ శంకుస్థాపన

### బ్రోచర్ విడుదల చేసిన చిన జీయర్ స్వామి




**మధురవాడ, (విశాఖ సమాచారమ్):-** రుషికొండ ఐటి హిల్ నెంబర్ 3 వద్ద నిర్మించనున్న మెగా హౌసింగ్ ప్రాజెక్టు ఐకానికా సిటి ఆఫ్ గోల్డ్ కు త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి గురువారం శంకుస్థాపన చేసి, బ్రోచర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 97 ఎకరాల సువిశాలమైన ఈ ప్రాజెక్టు వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్.సి.సి. సంస్థ అనుభవజ్ఞులైన ఐకానికా రియల్ ఎస్టేట్ కంపెనీతో కలిసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడం ఆహ్వానించదగ్గ పరిణామమని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కొత్తగా రానున్న టీసీఎస్, గూగుల్ వంటి దిగ్గజ ఐటి కంపెనీలు, టూరిజం, ఫార్మా ప్రాజెక్టుల వల్ల విశాఖలో నిర్మాణ రంగం ఊపందుకుంటుందని చెప్పారు. మై హోమ్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావు మాట్లాడుతూ గోవాను మించిన సముద్ర అందాలున్న విశాఖ రియల్ ఎస్టేట్ గమ్య స్థానమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐకానికా ప్రాజెక్ట్ చైర్మన్ కొట్టు మురళి మాట్లాడుతూ బెంగళూరు, హైదరాబాద్ లలో వేల సంఖ్యలో ఫ్లాట్లు, విల్లాలు నిర్మించామని వివరించారు. కార్యక్రమంలో ఐకానికా ప్రాజెక్ట్స్ ఎండీ కె.ఎల్. సంతోష్, అల్లూరి రంగరాజు, అల్లూరి సీతారామరాజు, వేణు, కార్పొరేటర్ లొడగల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు దరఖాస్తుల ఆహ్వానం

### పద్మ అవార్డుల దరఖాస్తుల ఆహ్వానం
### జిల్లా క్రీడా ప్రాదికారిక అధికారి జగన్మోహన రావు

**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ఆధ్వర్యంలో మే ఒకటవ తేదీ నుండి 31 వరకు అన్ని క్రీడా విభాగాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు దరఖాస్తుల ఆహ్వానిస్తునట్లు జిల్లా ప్రాధికార సంస్థ అధికారి ఎ. జగన్మోహన రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎనిమిది నుండి 14 ఏళ్ళ వయసు గల బాల బాలికలకు వివిధ క్రీడాంశాలలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని కావున జిల్లాలోని ఆసక్తి కలిగిన క్రీడాకారులు, క్రీడా అసోసియేషన్స్ , స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వ్యయమ ఉపాధ్యయులు, కొచ్ లు మరియు సీనియర్ క్రీడాకారులు ఈ నెల 25వ తేదీన సాయంత్రం 05.00 గంటల లోపు జిల్లా క్రీడా ప్రాదికారిక సంస్థ, అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యాలయం దరఖాస్తుల చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాల కొరకు 9000274225 మరియు 6303193400 సంప్రదించవచ్చుని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు మరియు రాష్ట్ర ప్రభుత్వం ఉతర్వులతో భారత ప్రభుత్వం ప్రతి ఏడాది గణతంత్ర దినోత్సవం వేడుకలలో అందజేసే 2026 సంవత్సరం క్రీడాకారులు మరియు క్రీడ ప్రోత్సహాకుల నుండి దరఖాస్తుల ఆహ్వానిస్తునట్లు తెలిపేరు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు www.padmaawards.gov.in వెబ్ సైట్ లో పొందుపరిచిన మార్గదర్శకాలు అనుకూలంగా దరఖాస్తులు పూరించి word/pdf రూపం లో sportsinap@gmail.com మరియు incentiveschemes@gmail.com మెయిల్స్ ద్వారా 26వ తేది లో గా పంపవలిసిందిగా తెలిపారు. ఇతర వివరాల కొరకు 9000274225 మరియు 6303193400 సంప్రదించవచ్చుని పేర్కొన్నారు.

## 50 శాతం సబ్సిడీ పై పాడి రైతులకు మిశ్రమ దాణా



**వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్) :-** పాడి రైతులకు ప్రభుత్వ సహకారం అందిస్తుందని మాడుగుల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు తెలిపారు. గురువారం మాడుగుల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ చిట్టి నాయుడు ఒక ప్రకటన ద్వారా పాడి రైతులు పశువులకు వాడే దాణా ఖర్చు తగ్గించడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాడి పశువులు కలిగిన రైతులకు 50శాతం సబ్సిడీ పై మిశ్రమ దాణా అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. ఈ పథకంలో తెల్ల రేషన్ కార్డు కలిగిన పాడి రైతులకు ఒక కిలో కు ధర రూ. 22.21 కాగా 50 కిలోలకు మిశ్రమ దాణా బస్తా ఖరీదు 1100 రూపాయలు. దీనిని 50శాతం సబ్సిడీ పై 550 రూపాయలకు పాడి రైతులకు అందిస్తుంది ఆయన ప్రకటించారు. ఈ పథకంలో ఒక పాడి రైతుకు ప్రస్తుతం 50 కిలోల నుండి 100 కిలోల వరకు సబ్సిడీ పై దాణా ఇవ్వబడుతుందని. రైతు సేవా కేంద్రాల ద్వారా కాని, పశు వైద్యశాలల్లో సిబ్బంది ద్వారా గాని బుక్ చేసుకోవచ్చు నని తెలియజేశారు. మరిన్ని వివరాలకు రైతులు దగ్గరలోని పశువైద్య శాలను లేదా రైతు సేవా కేంద్రంలోని పశుసంవర్ధక సహాయకున్ని కానీ సంప్రదించాలి అని డాక్టర్ చిట్టినాయుడు సూచించారు.

## ఉగ్ర దాడి కి నిరసనగా శాంతి ర్యాలీ..



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఆంధ్ర ఊటీ అరకులయ్యలో కొవ్వొత్తుల శాంతి ర్యాలీ నిర్వహించారు పహల్గాములో పర్యాటకులపై ఉగ్రవాదులు అతి కిరాతకంగా దాడులు జరిపి అనేకమంది ప్రాణాలను బలి తీసుకోవడం అనేది అత్యంత ఘోరమైన చర్యని ఖండిస్తూ అరకు వేలి ఎమ్మెల్యే రాగం మచ్చలింగం మరియు అనేకమంది రాజకీయ ప్రముఖులు నాయకులు కొవ్వొత్తుల ర్యాలీని అరకువెల్లి మండల్ ఆఫీస్ నుండి ఎంఆర్ఓ ఆఫీస్ వరకు నిరసన తెలియజేస్తూ ర్యాలీగా నిర్వహించారు ఈ ర్యాలీలో ఎమ్మెల్యే భారతమాతకు జై భారత పౌరులు పై ఉగ్రవాదుల దాడులను ఖండిద్దాం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు

## ఏప్రిల్ 26 న జీవీఎంసీ డిప్యూటీ మేయర్ పై అవిశ్వాస తీర్మానం సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి సంబంధించి ఏప్రిల్ 26 న శనివారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం కౌన్సిల్ సమావేశం మందిరంలో కార్పొరేషన్ సమావేశాన్ని నిర్వహించడం జరుగునని విశాఖ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై ఏప్రిల్ 26 న ఉదయం 11 గంటలకు జరుగబోవు జివిఎంసి కౌన్సిల్ సమావేశానికి హాజరవుతున్న ఎక్స్ అఫీషియో మెంబర్లు మరియు వార్డు మెంబర్లకు కౌన్సిల్ హాల్ ప్రాంగణంలోనికి ప్రవేశించిన పిదప వారి మొబైల్ ఫోన్ లను ఫ్లైట్ మోడ్ లో పెట్టుకోవలసినదిగా సూచించడమైనదని, ఎక్స్ అఫీషియో మెంబర్ మరియు వార్డ్ మెంబర్లకు మాత్రమే సమావేశ మందిరంలోనికి అనుమతి ఉంటుందని, ఇతరులను ఎవరినీ కూడా కౌన్సిల్ సమావేశం ప్రాంగణంలోనికి అనుమతించబడరని మరియు వార్డు మెంబర్లు తమ ఐడెంటిటీ కార్డు తో హాజరు కాగలరని, ఈ సమావేశానికి నియమించిన రో అధికారులకు, ఐడెంటిఫికేషన్ అధికారులకు సహకరించవలసిందిగా కోరడమైనదని కలెక్టర్ తెలిపారు.

## ఇన్చార్జి మంత్రి ఆధ్వర్యంలో నేడు పలు కార్యక్రమాలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాలో పలు కార్యక్రమాలు జరగనున్నాయి. ముందుగా ఉదయం 9.00 గంటలకు జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనున్న దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడ నుంచి కలెక్టరేట్ లో జరిగే జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశంలో పాల్గొని వివిధ అంశాలపై సమీక్షిస్తారు. భవిష్యత్తు కార్యాచరణపై అధికారులకు, ప్రజా ప్రతినిధులకు దిశానిర్దేశం చేస్తారు. అనంతరం డీఆర్సీలో చర్చకు వచ్చిన అంశాలపై మీడియాకు వివరిస్తారు. మధ్యాహ్నం విరామం అనంతరం సాయంత్రం 3.00 గంటలకు కలెక్టరేట్లో చందనోత్సవం ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఈ సమావేశాల్లో మంత్రితో పాటు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యం అవుతారు. ఈ మేరకు అధికారులు జిల్లా పరిషత్ లో, కలెక్టరేట్లో సంబంధిత ఏర్పాట్లు చేశారు.

## ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సందర్భంగా మహాత్మా గాంధీ, అంబెద్కర్ చిత్ర పటానికి ముఖ్య అతిథిగా విచ్చిసిన ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు గ్రామీణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం గ్రామ స్వరాజ్య సాధన కొరకు అనేక చర్యలు తీసుకుంటున్నాయని, నిధులను నేరుగా గ్రామ పంచాయతీలకు విడుదల చేస్తున్నారని తెలిపారు.. పంచాయతీల సిబ్బంది మరియు పాలకవర్గం ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం వంటి రంగాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎం.పి.డి.ఓ ధర్మ రావు, కో ఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, ఎం.ఈ. ఓ దివాకర్, మాజీ ఆర్.ఈ. సి.ఎస్ చైర్మన్ చల్ల కనకరావు, వై.సి.పి నాయకులు బొద్దపు చిన్నారావు, పైల రాధ కృష్ణ, వగ్రీ హరి, మండల కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పశువుల నీటి కోసం తొట్లకు శంకుస్థాపన



**గొలుగొండ, (విశాఖ సమాచారమ్):-** మండలం లోగల సాలిక మల్లవరం గ్రామంలో పశువుల నీటి కోసం తొట్లకు గురువారం శంకుస్థాపన కార్యక్రమం సాలిక మల్లవరం టిడిపి సీనియర్ నాయకులు పెదిరెడ్ల మల్లేశ్వరరావు, మాజీ సర్పంచ్ పెదిరెడ్ల రాము, ఇందల నాగరాజు, సూపర్ సర్పంచ్ పెద్దిరెడ్డి అప్పలనాయుడు ఎన్ ఆర్ఈజీఎస్ ఏపీవో సూర్య మణి ,వీ ఆర్పి పి భూదేవి టెక్నికల్ అసిస్టెంట్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అలాగే అనంతరం ఎర్ర చెరువులో ఉపాధి హామీ కూలీలు చెరువులో పనిచేసే అనంతరం కూలీలతో ఏపీవో సూర్యని మాట్లాడుతూ ఉదయం పనిలోకి వచ్చింది కొలతలు ప్రకారంగా పనిచేసే ఎప్పటికప్పుడు నచ్చలను వెరిఫికేషన్ చేసుకోవాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టెక్నికల్, అసిస్టెంట్ వి ఆర్ పి , పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**కే.కోటపాడు, (విశాఖ సమాచారమ్):-** రోడ్డు దాటుతున్న వ్యక్తిని బైక్ ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మరణించిన సంఘటన ఇది ఎందుకు సంబంధించి మృతిని బంధువులు ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కే సంతపాలెం గ్రామంలో సర్వసిద్ధి అచ్చిబాబు (54) ఈనెల 21వ తేదీన రోడ్డు దాటుతుండగా ఎదురుగా వచ్చిన బైక్ ఢీ కొట్టింది. అచ్చి బాబును కే కోటపాడు లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం విశాఖలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి మెరుగైన చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ నుండి విశాఖ కేజీకి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి చనిపోయారు. మృతుడు అచ్చి బాబుకు భార్య శ్రీరాములమ్మ ఇద్దరు అవివాహిత కుమార్తెలు కలరు. కే కోటపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో చోడవరం నియోజకవర్గంలో మెగా జాబ్ మేళా

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తేదీ 26-4-2025 శనివారం ఉదయం 9-00 గంటలకు స్థానిక గవర్నమెంట్ హైస్కూల్, గాంధీ గ్రామం నందు దాదాపు 23 పైగా కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగ యువతీ , యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ మెగా జాబ్ మేళాలో బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయని , వాటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తెలియజేశారు.మెగా జాబ్ మేళాకు హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు పదవ తరగతి/ ఇంటర్/ ఐ.టి.ఐ/ డిప్లొమా/బి. ఫార్మసీ బి. ఫార్మసీ, నర్సింగ్ /డిగ్రీ /బి.టెక్/ పి.జి, విద్యార్హతలు కలిగిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో హాజరుకావాలని అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సూచించారు. మరిన్ని వివరాలకు,9494791935, 7981102224 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరములను https://naipunyam.ap.gov.in/user-registration లో నమోదు చేసుకోగలరని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గోవిందరావు తెలియజేశారు.

# గ్రామాభివృద్ధికి పంచాయతీలే మూలస్తంభాలు

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్. ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** గ్రామాల అభివృద్ధికి పంచాయతీలే మూల స్తంభాలు అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో జెడ్పీ చైర్‌పర్సన్ జె. సుభద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థ కీలకంగా మారిందని, ప్రజలతో నేరుగా సంబంధాలు కలిగిన అధికారులుగా పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు గొప్ప బాధ్యతను నిర్వర్తిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో స్వయం సమృద్ధికి సర్పంచులు, వార్డు సెక్రటరీలు సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు ప్రాథమిక సౌకర్యాలు అందించడంలో ప్రభుత్వ పథకాల పాత్రను ఆయన విశదీకరించారు. స్వయం శాసనం - గ్రామాల బలపాటు అనే దృక్పథంతో పంచాయతీలను అభివృద్ధి దిశగా నడిపించాలని సూచించారు. పీఎం సూర్యధర్ పథకం కింద జిల్లాలో ఎంపికైన గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు వెల్లడించారు.

జడ్పీ చైర్‌పర్సన్ జె. సుభద్ర మాట్లాడుతూ, 73వ రాజ్యాంగ సవరణ ద్వారా 1993 ఏప్రిల్ 24 నుండి దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థకు నూతన పునాదులు ఏర్పడ్డాయని గుర్తుచేశారు. ప్రతి గ్రామం అభివృద్ధిలో ముందుండేందుకు పంచాయతీ ప్రతినిధులు నిధుల సమీకరణపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. అనంతరం మోడల్‌గా సేవలందించిన సర్పంచులను మెమెంటోలను బహుకరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ బి. సత్యవతి, డిప్యూటీ సీఈఓ రాజ్ కుమార్, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# 60 కంపెనీలతో మెగా జాబ్‌మేళా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** జెడ్‌పీహెచ్ స్కూల్ , గోపాలపట్నం నందు ప్రభుత్వ విప్ గణబాబు ఆద్వర్యంలో మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించాడం జరిగింది.

ముఖ్య అతిథిలుగా విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీ భరత్, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, శాసన మండలి సభ్యులు చిరంజీవి పాల్గొని మెగా జాబ్ మేళా ను ప్రారంభించాడం జరిగింది.

ఈ మెగా జాబ్ మేళాలో సుమారుగా 3000 మంది నిరుద్యోగులు పాల్గొన్నారు.

సుమారుగా 60 కంపెనీలు నారి యొక్క ప్రతినిధులు , హెచ్ఆర్‌లు పాల్గొని ఇంటర్వ్యూలో అరహతలు సాధించిన నిరుద్యోగులకు అతిథిలు చేతులు మిదిగా నియామక పత్రాలు ఆడించడం జరిగింది.

పదో తరగతి పరీక్షల ఫలితాలు లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అతిధిలు చేతులు మిదిగా సన్మానించి , సత్కరించటం జరిగింది.

ఈ సందర్భంగా శ్రీ భరత్ గారు మాట్లాడుతూ మెగా జాబ్ మేళా ను నిర్వహించినందుకు గణబాబు గారిని అభినందిస్తూ మెగా జాబ్ మేళా లో కంపెనీల ప్రతినిధులు పాల్గొని వేలాదిగా నిరుద్యోగులలో అరహతలు సాధించిన నిరుద్యోగులకు నియామక పత్రాలు ఆడించడం ప్రోత్సకారంగా ఉంటుంది అని తెలిపారు.

కలెక్టర్ గారు మాట్లాడుతూ స్కిల్ మెగా జాబ్ మేళా ను స్కిల్ దేవలప్మెంట్ కార్పొరేషన్ చక్కగా నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కనిపిస్తునందుకు అభినందనియమని తెలుపుతూ నిరుద్యోగులకు అవకాశం కల్పించిన ,కంపెనీల ను కృతజ్ఞతలు తెలుపుతూ అరహతలు సాధించిన నిరుద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

గణబాబు మాట్లాడుతూ నేను ఈ స్కూల్ లొనే చదువు కున్నానని , స్కూల్ అభివృద్ధి లో భాగంగా స్కూల్ మైదానం ,ఇండోర్ స్టేడియం ఏర్పాటుచేసుకొని క్రీడలకు ఎంతో ఉపయోగ కరంగా వున్నదని తెలిపారు.

పదో తరగతితో పాటు బాలికల జూనియర్ కళాశాల ఏర్పాటుచేసుకోవడం, ఈ యదాది ఇంటర్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించు కోవడం జరిగింది అని తెలియజేశారు.

గురువారం మెగా జాబ్ మేళా మన ప్రాంతంలో ఏర్పాటు చేసికోవడం జరిగిందని 60 కంపెనీల ప్రతినిధులు పాల్గొని సుమారుగా 3000 మంది పాల్గున్న నిరుద్యోగులను ఇంటర్వ్యూలు చేసి అరహతలు సాధించిన 1000 పైగా నిరుద్యోగులకు కంపెనీ ల నియమక పత్రాలు ఆడించడం జరిగిందిఅని నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించాలన కంపెనీలకు కృతజ్ఞతలు తెలుపుతూ , ఉద్యోగం సాధించిన నిరుద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

లి మెగా జాబ్ మేళా కి సహకరించిన స్కిల్ దేవలప్మెంట్ కార్పొరేషన్ వారికి జీవీఎంసీ సిబ్బంది కి , హాస్పిటల్ సిబ్బందికి , కూటమి నాయకులను , కార్యకర్తలకు , స్కూల్ సిబ్బందికి , స్కూల్ పూర్వ విద్యార్థులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నను.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ గండి బాబ్జీ గారు , జోనల్ కమిషనర్ , టీడీపీ యువనేత మౌర్య సింహ టీడీపీ కార్పొరేటర్లు బొమ్మిడీ రమణ , దాడి వెంకట రమేష్ , శరగడం రాజశేఖర్ , మరియు టిటీడీపీ ,జనసేన , బీజేపీ నాయకులు ,కార్యకర్తలు , మహిళ నాయకులు , స్కూల్ పూర్వ విద్యార్థులు , జీవీఎంసీ సిబ్బంది , హాస్పిటల్ సిబ్బంది , అధిక సంఖ్యలో నిరుద్యోగులు మొదలగున్నవారు పాల్గొన్నారు

# పాలనలో ఏఐ వినియోగించినా మానవీయకోణం ముఖ్యం

## స్మార్ట్ పాలనకు ప్రాధాన్యత... త్వరలో భారీ డేటా లేక్ ఏర్పాటు
## ఏఐ వర్క్‌షాప్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, (విశాఖ సమాచారమ్):-** పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజలకు సేవల విషయంలో మానవీయకోణం చూపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏఐ ఆధారిత స్మార్ట్ వ్యవస్థ ఏర్పాటుతో రియల్ టైమ్‌లో సేవలు అందించవచ్చని... ఇందుకోసం పాత విధానాల స్థానంలో నూతన సాంకేతికతను ప్రవేశ పెట్టాల్సి ఉందన్నారు. టెక్నాలజీ అనేది ప్రజల కోసం ఉపయోగపడాలని రాష్ట్రంలో భారీ డేటా లేక్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి అన్నారు. 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' అంశంపై గురువారం సచివాల యంలో ఉన్నతాధికారులతో జరిగిన వర్క్‌షాప్‌ను ప్రారంభించి, ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియో గంపైన ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు.

**ఇంటర్నెట్ కోసం ఎదురుచూసిన రోజులవి**

2 ఎంబీపీఎస్ ఇంటర్నెట్ కోసం ఎదురుచూసిన రోజుల నుంచి డేటా ఆధారిత పాలన దిశగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దిన నేటి వరకు తన ప్రయాణాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. 30 ఏళ్లనాడు చేసిన ప్రయత్నంతో నేడు ఏపీ టెక్నాలజీలో కీలకంగా ముందుందని ప్రస్తావించారు. మన ప్రభుత్వ వ్యవస్థల్లో మేధాసంపత్తి ఉన్నవారు ఉన్నప్పటికీ ఇంకా పాత విధానాలు అనుసరిస్తున్నారని... పాలనలో తీరు మారాలన్నారు.

**వేగంగా భూరికార్డుల డిజిటలైజేషన్**

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతుల్లో అధికంగా 75 శాతం భూసంబంధితమైనవే ఉన్నాయని, ఈ సమస్య పరిష్కారానికి త్వరితగతిన భూ రికార్డుల డిజిటలైజేషన్ చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఒకప్పుడు ఇస్రో ఉపగ్రహ ప్రయోగాలను ఆశ్చర్యంగా చూశామని, ఇప్పుడు మన స్టార్టప్‌లు రూ.30 కోట్లతో ఉపగ్రహాలను తయారు చేస్తున్నాయని, దీంతో ప్రపంచం మనవైపు గర్వంగా చూస్తోందన్నారు. ఈ వర్క్‌షాప్ దేశానికి ఒక నమూనాగా నిలుస్తుందని, డిజిటల్, డైనమిక్, ప్రజల కోసం పని చేసే పాలనకు ఇది ఆరంభమని ముఖ్యమంత్రి అన్నారు.

**రెండు రోజుల పాటు వర్క్‌షాప్**

రెండు రోజుల పాటు జరిగే వర్క్‌షాప్‌లో గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. ఏఐ, ఎంఎల్, డీఎల్, చాట్ జీపీటీ, జెమిని, డేటా డ్రివెన్, ఎవిడెన్స్ బేస్డ్ గవర్నెన్స్, ఏఐ ప్లేబుక్, ఏఐ బేస్డ్ పైలెట్ ఐడియాస్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్స్ జరుగుతాయి. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పౌర సేవల్లో టెక్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, వచ్చే ఫలితాలపై కేస్ స్టడీస్‌ను అధికారులు పరిశీలిస్తారు. ఏయే విభాగాల్లో ఎటువంటి సాంకేతికను వినియోగించవచ్చు, ప్రస్తుతం ఉన్న సమాచారం ఆధారంగా సేవల్ని ఎలా విస్తృత పరచవచ్చు అనే దానిపై ప్రజంటేషన్ ద్వారా నిపుణులు విశ్లేషిస్తారు. వ్యవసాయం, విద్య, వైద్య, పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని వివరిస్తారు. వర్క్‌షాప్‌లో మొదటిరోజు కార్యదర్శులు హాజరు కాగా, రెండోరోజు విభాగాధిపతులు పాల్గొంటారు. ఈ వర్క్‌షాప్‌కు సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీ శాఖ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్, వాద్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సీఈవో ప్రకాష్ కుమార్, డబ్ల్యుజీడీటీ డీన్ కమల్ దాస్ హాజరయ్యారు.

# కాశ్మీరీయులకు భద్రత కల్పించండి : హెూంమంత్రిని కోరిన ముఫ్తీ




**శ్రీనగర్:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం మితవాద శక్తుల బెదిరింపుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా కాశ్మీరీయులకు భద్రత కల్పించాలని పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ గురువారం కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాను కోరారు. పహల్గాం ఉగ్రవాద దాడి మృతులకు సంతాపం తెలిపారు. వారి కుటుంబసభ్యులకు సంఘీభావం ప్రకటించేందుకు అమిత్‌షాతో మాట్లాడినట్లు ఎక్స్‌లో పేర్కొన్నారు. " ఈ దు:ఖ సమయంలో మేము దేశం వెంట ఉన్నాం. వివిధ రాష్ట్రాల్లోని కాశ్మీరీ విద్యార్థులు, వ్యాపారులను కొన్ని శక్తులు బహిరంగంగా బెదిరిస్తున్న నేపథ్యంలో వారి భద్రతకు హామీ ఇవ్వాల్సిందిగా హెూంమంత్రిని అభ్యర్థించాను. అటువంటి సంఘటనలు ఎక్కడ జరిగినా వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని వారికి భద్రత, రక్షణ కల్పించాలని కోరాను" అని ముఫ్తీ తెలిపారు.

కాశ్మీరీ విద్యార్థుల భద్రతను నిర్ధారించాలని కేంద్రాన్ని అభ్యర్థిస్తున్నట్లు ఎక్స్‌లో పేర్కొన్నారు.డెహ్రాడూన్‌లో పనిచేస్తున్న, చదువుతున్న కాశ్మీరీ ముస్లింలను ఒక రోజులోగా అక్కడి నుండి వెళ్లిపోవాలని, లేకుంటే తీవ్ర చర్యలు ఎదుర్కోవాల్సి వుంటుందని హిందూ రక్షా దళ్ బెదిరింపులకు దిగిన సంగతి తెలిసిందే.

# చందనోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన గంటా

**సింహాచలం, (విశాఖ సమాచారమ్):-** ఈనెల 30 వ తేదీన జరగనున్న సింహాచలం శ్రీ వరహా నృసింహ స్వామి వారి చందనోత్సవ ఏర్పాట్లను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. సాధారణ, ప్రత్యేక క్యూ లైన్లు, దర్శనానికి పట్టే సమయం, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న క్యూ కాంప్లెక్స్ కు ప్రారంభోత్సవం చేశారు. పాత పి.ఆర్.ఓ. ఆఫీస్ వద్ద చందనోత్సవం రూ.300, రూ.1,000 ల ప్రత్యేక టికెట్ అమ్మకాలను ప్రారంభించి, భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ స్వామి వారి నిజరూపాన్ని దర్శించుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అదేసమయంలో సాధారణ భక్తులు ఇబ్బంది పడకుండా దర్శనం చేసుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**చందనం అరగదీసిన గంటా**

సింహాద్రి అప్పన్నను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం మంత్రోర్చనల నడుమ పండితులు శాస్త్రోక్తంగా స్వాగతం పలికి, వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం పవిత్రమైన చందనం అరగతీతలో పాల్గొని స్వామి వారి సేవలో పాల్గొన్నారు. ఈఓ కె. సుబ్బారావు, ఏఈఓ ఎన్. ఆనంద్ కుమార్, కార్పొరేటర్ పి.వి.నరసింహం, వార్డు టీడీపీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, గుసిడి శంకర్రావు, మధు, అవినాష్ తదితరులు ఉన్నారు.

# ఏపీ రాష్ట్ర భారత ఆహార సంస్థ డైరెక్టర్ పరిశీలన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విశాఖపట్నం కంచరపాలెం లో వున్న భారత ఆహార సంస్థ ఆఫీస్ కు ఏపీ రాష్ట్ర భారత ఆహార సంస్థ డైరెక్టర్ రాజా మురళీమోహన్ రాజు తనిఖీ చేసారు గిడ్డంగులు వున్న బియ్యం, గోధుమలు, భద్రతా విషయం మరియు పర్యవేక్షణ, పురుగులు పట్టకుండా తీసుకొంటున్న జాగ్రత్తలు పర్యవేక్షణ చేసారు, అంతేకాకుండా అక్కడి ఉద్యోగులతో మొన్న పెహల్ గాం లో తీవ్రవాదుల చేతిలో మరణించిన వారికి 2నిముషాలు మౌనమ్ పాటించారు,భారత ఆహార సంస్థ కంచరపాలెం వారు జీ వి ఎం సి వారితో అవ్వవలసిన పనులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిస్కారం చేస్తామని చెప్పారు ఇంతేకాకుండా అక్కడి కార్మికులతో వారికి భీమా, ప్రమాద సహాయం కేంద్ర ప్రభుత్వం పథకాలను చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం లో బీజేపీ స్వచ్ భారత్ కన్వినర్ లెంక శ్రీరామ్, బీజేపీ జిల్లా ఎక్సక్యూటివ్ మెంబెర్ నంబూరి కుమార్ పాల్గొన్నారు.

# జ్యుడిషియల్ రిమాండ్‌కు పీఎస్ఆర్ ఆంజనేయులు

## కానూరు సీఐడీ కార్యాలయం నుంచి బయటకు వస్తున్న పీఎస్ఆర్ ఆంజనేయులు



అమరావతి: వైకాపా ప్రభుత్వ హయాంలో ముంబయికి చెందిన సినీ నటి కాదంబరీ జెత్వానీపై తప్పుడు కేసు పెట్టించి, అక్రమంగా అరెస్ట్ చేసి వేధింపులకు గురిచేసిన కేసులో ఏ2, సీనియర్ ఐపీఎస్ అధికారి, నిఘా విభాగం అప్పటి అధిపతి పీఎస్ఆర్ ఆంజనేయులుకు విజయవాడ సీఐడీ కోర్టు మే 7 వరకు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. విజయవాడలోని మూడో అదనపు చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్/ సీఐడీ కోర్టు న్యాయాధికారి పి.తిరుమలరావు బుధవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. అనంతరం ఆంజనేయులును సీఐడీ అధికారులు విజయవాడలోని జిల్లా కారాగారానికి తరలించారు. ఓ పారిశ్రామికవేత్తను అత్యాచార కేసు నుంచి బయట పడేసేందుకు అప్పటి సీఎం జగన్ హయాంలో సీఎంవో కేంద్రంగా నాటి నిఘా విభాగాధిపతి పీఎస్ఆర్ ఆంజనేయులు వైకాపా నేత కుక్కల విద్యాసాగర్, తదితరులతో కలిసి ఫోర్జరీ దస్త్రం ఆధారంగా తనపై అక్రమ కేసు పెట్టి, వేధించారని కాదంబరీ జెత్వానీ ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో రెండో నిందితుడిగా ఉన్న ఆంజనేయులును మంగళవారం అదుపులోకి తీసుకున్న సీఐడీ అధికారులు బుధవారం ఉదయం 9 గంటలకు విజయవాడ సీఐడీ కోర్టులో హాజరు పరిచారు.

# గుర్రాల జలపాతం లో యువకుడు గల్లంతు

**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** అల్లూరి సీతారామరాజు జిల్లా జి మాడుగుల మండలం పెద్దలో చెల్లి పంచాయతీ గుర్రాయి జలపాతం లో యువకుడు స్నానం చేస్తూ గల్లంతయినట్టు తెలిసింది. జి మాడుగుల కు చెందిన చెందిన కొందరు యువకులు గురువారం నాడు గుర్రాయి జలపాతం చూడ్డానికి వెళ్లారని అందులో ఒక యువకుడు శ్యామ్ కాలుజారి తెలిసింది. యువకుడు రాళ్ల మధ్యలోసొరంగంలో కు రువుపోయినట్లు తెలిసింది. విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి వెళ్లి ఈ ఒక్కడి కోసం గాలిస్తున్నారు.

# జీఓ నెంబర్ 03 నీ ప్రాణం పొయ్యండి

## మెగా డిఎస్సి కి నోటిఫికేషన్ విడుదల చేయండి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):-** అరకు నియోజకవర్గం మండల కేంద్రము లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహము వద్ద జీ ఓ నెంబర్ 3 ఆర్డినెన్స్ చట్టబద్ధత కల్పించాలని గిరిజనుల కు మెగా డీఎస్సీ వద్దు ఆదివాసి స్పెషల్ డిఎస్సి ముద్దు గిరిజనుల ఉద్యోగ భద్రతకు కూటమి బిజెపి టిడిపి జనసేన గిరిజన నాయకులు మౌనము వీడండి అని ప్లే కార్డు పట్టుకుని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఏపీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాచి పెంట చిన్నస్వామి మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ప్రతిపక్ష హెూదాలో గిరిజనులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలు చేయండి రాష్ట్రంలో గిరిజన ప్రాంత నిరుద్యోగులకు నిరాశ మిగిలించారు మెగా డీఎస్సీ అంటే 16 వేల పోస్టులు కాదు రాష్ట్రంలో భారీ సంఖ్యలో ఉపాధ్యాయా. పోస్టులు ఖాళీగా ఉన్నాయి మెగా డీఎస్సీ అంటే సుమారు 30000 నుండి50 వేల పోస్టులు ఉన్నాయి వీటికి నోటిఫికేషన్ విడుదల చేయండి గత రాష్ట్ర ప్రభుత్వము ఈ రాష్ట్ర ప్రభుత్వము రెండు దొందు దొందుయే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు నోటిఫికేషన్ తీయకపోవడం వలన . రాష్ట్రంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయాయి ప్రస్తుతము అటెండర్ పోస్టుకు పిహెచ్డి. పీజీ. అభ్యర్థులు. కూడా దరఖాస్తు చేసుకుంటున్నారు ఉద్యోగ అవకాశాలు లేక లక్షలలో నిరుద్యోగులు రోడ్డున తిరుగుతున్నారు గత రాష్ట్ర ప్రభుత్వం అప్పుడున్న కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీతోనే జతకట్టి ఉండింది గిరిజనులకు భారీ అన్యాయం చేసింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వము బిజెపి పార్టీతో జతకట్టి ఉన్నారు గిరిజనులకు అన్యాయం చేయవద్దు. మోసం చేయకండి. గిరిజనుల కోసం న్యాయం చేయడానికి ఏం మార్గంలో అయినా న్యాయమైన గిరిజన హక్కులు. చట్టాలు కల్పించవచ్చు. గిరిజనులకు సుమారు 64 శాఖలో గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత చట్టం తీసుకురావాలి గిరిజన కూటమి నాయకులు గతంలో ఉన్న వైసిపి పార్టీ రాష్ట్ర ప్రభుత్వంలో ఎంపీ ఎమ్మెల్యేలు. మౌనంగా ఉండేరని. కూటమి నాయకులు మీరు మౌ నంగా ఉండవద్దు గిరిజనులకు న్యాయం కోసం మౌనము వీడాలి గిరిజన మెగా డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని గిరిజనుల తరపున కూటమి రాష్ట్ర ప్రభుత్వము గిరిజన కూటమి తెలుగుదేశం. జనసేన. బిజెపి పార్టీల నాయకులు గిరిజన సమస్యలపై స్పందించాలనికాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా చైర్మన్ కన్నూరి ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాంగి గంగాధర్ శెట్టి భగత్ రామ్ గంపరాయి భానుచందర్ కొర్రమితుల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బలహీనపడుతున్న ప్రజాస్వామ్యం : మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పి.వి.రమేష్



**విజయవాడ :** భారతదేశంలో ప్రజాస్వామ్యం క్రమంగా బలహీనపడుతోందని ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పి.వి. రమేష్ పేర్కొన్నారు. ఇందుకు ఎన్నికల సంస్కరణల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. కులం, మతం, ప్రాంతీయ సమస్యలు, డబ్బు, మద్యం వంటి ప్రలోభాల వల్ల ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా జరగడం లేదని ఆయన పేర్కొన్నారు. విజయవాడలో జన చైతన్య వేదిక నిర్వహించిన మీడియా సమావేశంలోలో ఆయన మాట్లాడారు. ప్రధాన రాజకీయ పార్టీలు స్పష్టమైన కారణాల వల్ల ఎన్నికలలో ధనవంతులైన అభ్యర్థులను మాత్రమే పోటీకి నిలబెడుతున్నాయని, నేర నేపథ్యం ఉన్నవారు ఎన్నికల్లో గెలుస్తున్నారని ఆయన తెలిపారు. ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం తప్ప మరొకటి కాదని ఆయన అన్నారు. పోలైన మొత్తం ఓట్లలో 33% కంటే తక్కువ ఓట్లు ఉన్న పార్టీలు అధికారంలోకి రాగలిగినందున దామాషా ప్రాతినిధ్యాన్ని అవలంబించాల్సిన అవసరాన్ని రమేష్ నొక్కి చెప్పారు. అధికార పార్టీ ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేయడం వల్ల కలిగే పరిణామాల గురించి హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణలో రాజకీయ జోక్యం ఉండకుండా ఉండటానికి ఎన్నికల కమిషన్‌కు స్వేచ్ఛగా వ్యవహరించడానికి ఎన్నికలకు మూడు నెలల ముందు రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన సూచించారు.

2nd pages.qxd 4/24/2025 8:10 PM Page 4



# విశాఖ సమాచారమ్

**శుక్రవారం 25-4-2025**

## దేశ సమగ్రత పై ప్రత్యక్ష దాడి

పక్షపాత రాజకీయాలకు ఇది సమయం కాదు. పెహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన వారికి శిక్ష విధించాలి. బాధితులకు న్యాయం జరగాలి. మన దేశ ఐక్యత, సమగ్రతపై ప్రత్యక్ష దాడి జరిగింది. ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు అందరూ నడుం బిగించాలి. మానవ నాగరికతకు ప్రబల శత్రువుగా పరిణమించిన ఉగ్రవాదం మరోసారి తన పైశాచికత్వాన్ని ప్రదర్శించింది. పాకిస్థాన్ ప్రేరేపిత ముష్కర మూకల స్వైరవిహారంతో సుందర కాశ్మీర్ మొన్న మంగళవారం మళ్లీ రక్తసిక్తమైంది.. పిల్లా పాపలతో ప్రశాంతంగా ప్రకృతి మాత ఒడిలో సేద దీరుదామని పహల్గాం సమీపంలోని బైసరన్ లోయలోకి అడుగు పెట్టిన పర్యాటకులకు జీవితాంతం గుర్తుండిపోయే పీడకలలే మిగిలాయి. పన్నెండు రాష్ట్రాలకు చెందిన పదుల సంఖ్యలో యాత్రికులను కాల్చి చంపిన ఉగ్రవాదుల కిరాతకత్వం, వ్యక్తిగత వివరాలను ఆరాతీసి మరీ వికృత మారణ కాండకు దిగిన ముష్కరుల రాక్షసత్వం– యావద్దేశాన్ని ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురి చేశాయి. అమర్నాథ్ జ్యోతిర్లింగ దర్శనానికి వచ్చిన భక్తులే లక్ష్యంగా గతంలో కశ్మీర్ ఉగ్రవాద దాడులు జరిగాయి. నిరుడు అనంత్నాల్లో టూరిస్టు క్యాంపు పై, రియాసీ జిల్లాలో యాత్రికుల బస్సు పై ముష్కరుల చేతుల్లోని ఎసాల్ట్ రైఫిళ్లు తూటాల వర్షం కురిపించాయి. వాటన్నింటినీ మించిన మొన్నటి ఘోరానికి ఒడిగట్టింది పాక్ చంకలోని లష్కరే తొయిబా అన్నది సుస్పష్టమే. దారుణ నర మేధానికి పాల్పడిన ప్రతి ఒక్కడూ తగిన మూల్యాన్ని చెల్లించి తీరాల్సిందే! విశాల భారతంతో జమ్మూ కశ్మీర్ సమగ్ర అనుసంధానానికి అవరోధంగా నిలిచిందనే అపప్రథను మూట గట్టుకున్న ఆర్టికల్ 370ను కేంద్రం అయిదేళ్ల కిందట రద్దు చేసింది. అంతవరకు ఇండియాపై ఆజన్మాంత వైరాన్ని నూరిపోస్తూ స్థానికుల్లో ముఖ్యంగా యువతలో హింసోన్మాదాన్ని రెచ్చగొట్టిన వేర్పాటు వాదులకు పగ్గాలు బిగించడం ఆరంభమైంది. సీమాంతర ఉగ్ర వాదులకు మద్దతుగా నిలిచే వర్గాల పై నిరంతరం నిఘా వేయడం, ముష్కరులకు ఆర్థిక తోడ్పాటు అందకుండా చర్యలు తీసుకోవడం, భద్రతా దళాల సాయుధ సంపత్తిని ఆధునికీకరించడం తది తరాలను కేంద్రం ప్రాధాన్యాంశాలుగా స్వీకరించింది. వీటన్నింటి మూలంగా జమ్మూ కశ్మీర్లో ఉగ్రవాద సంబంధిత ఘటనల సంఖ్య తగ్గింది. 2018లో అటువంటివి 228 చోటు చేసుకుంటే, 2023కు వచ్చేసరికి అవి 46కు పడిపోయాయి. కానీ– స్థానిక సంస్థల ప్రతినిధులు, నిరాయుధ పోలీసులు, వలస కూలీల పై మొన్నా మధ్య జరిగిన లక్షిత దాడులు– ఉగ్రవాద రక్కసిని పూర్తిగా తుదముట్టించాల్సిన అవసరాన్ని చాటి చెప్పాయి. జమ్మూ కశ్మీర్ పురోగతిని స్తంభింపజేసేందుకు పర్యాటకుల నెత్తురును కళ్ల జూసిన ముష్కరులను ఏరేయాలి. అందివస్తున్న ఏఐ సాయంతో నిఘాను పటిష్టపరచి చొరబాటను నివారించాలి. కలుగులో దాగిన స్లీపర్ సెల్స్ ఆనుపానులను కనిపెట్టి రూపుమాపాలి! కశ్మీర్ లోయలో ప్రగతి వనాలు విరబూయాలంటే ముందు శాంతి నెలకొనాలి. సామరస్యపూర్వక వాతావరణంలో భారతావని వికాస యాత్రలో కశ్మీరీలను భాగస్వాములను చేయాలి. అందుకోసమే రూ.58,477 కోట్లతో అక్కడ వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను కేంద్రం చేపట్టింది. పారిశ్రామికంగానూ జమ్మూ కశ్మీర్ ఎదిగితే– యువతకు మెరుగైన ఉపాధి లభిస్తుంది. ఆ మేరకు అక్కడ కొత్త పెట్టుబడులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం– పర్యాటకానికీ చేయూతనిస్తోంది. ఆ క్రమంలోనే నిరుడు 2.3 కోట్ల మంది యాత్రికులు కాశ్మీరాన్ని సందర్శించారు. అలా పునర్వైభవానికి నోచుకుంటున్న జమ్మూ కశ్మీర్ పర్యాటకం తాజా మారణహోమం మూలంగా తీవ్రంగా ప్రభావితమయ్యే అవకాశాలున్నాయి. అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ ఇండియాను సందర్శిస్తున్న సమయంలో, భారత ప్రధాని మోదీ సౌదీ పర్యటనకు వెళ్లిన కీలక తరుణంలో బృందాలు బైసరన్ లోయలో బీభత్సం సృష్టించాయి. అంతర్జాతీయంగా పరువు మాసిన పాకిస్థాన్ ఇప్పుడు ఇండియాపై అసహనంతో రగిలిపోతోందనడానికి ఈ అమానవీయ హేయ దాడే సాక్ష్యం. దీంతో తనకు సంబంధం లేదంటున్న ఇస్లామాబాద్ ప్రకటలన్నీ అబద్ధాలే.

### పంచాంగం

శుక్రవారం 25-4-2025
శ్రీ విశ్వావసు నామ సంవత్సరము
ఉత్తరాణాయణం, వసంత రుతువు
చైత్ర మాసం

| | |
|---|---|
| తిథి | : బ. ద్వాదశి ప. 11.45 |
| నక్షత్రం | : పూర్వాభాద్ర ప. 8.54 |
| వర్జ్యం | : సా. 5.32 ల 6.58 |

### మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫోటోతో సహా ప్రచురిస్తాము.


**మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్**
**vspnews4@gmail.com**
**వాట్సాప్ నంబర్ : 9100986585.**

# కోరికలు తీర్చే కల్పవల్లి కామాఖ్య

నీలా చల్ కొండలపై వెలిసిన కామాఖ్య మాత అత్యంత శక్తి పీఠాల్లో ముఖ్యమైనది. మహిళలకు సంతానాన్ని ప్రసాదించే చల్లని తల్లి. పిల్లలు లేనివారు ఈ క్షేత్రం దర్శిస్తే సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. కామాఖ్య అంటే భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లి అని అర్థం. అలాగే కార్తికేయ తల్లి కావున కామాఖ్య పేరు వచ్చిందని నమ్ముతారు. ఇది తాంత్రిక ఆరాధకులకు ముఖ్యమైన దేవాలయం. అస్సాం రాష్ట్రంలోని గౌహతి సమీపంలో కొలువై ఉంది. కామాఖ్య మాత సతీదేవి యోనిపడిన ప్రదేశంగా భావిస్తారు. కొందరు సతీ దేవి గర్భం పడిన ప్రదేశంగా భావిస్తున్నారు. సంవత్సరంలో అంబుబాచి మేళా సమయంలో మాత రుతుక్రమం జరిగే మూడు రోజులు జూన్ 22 నుంచి 25 వరకూ భక్తులకు కామాఖ్య దర్శనం ఉండదు. గుడి మూసివేస్తారు. పూజారులకూ ప్రవేశంలేదు. ఆ మూడురోజులు పురుషులకు ప్రవేశం ఉండదు. ఆమె మీద తెల్లటి పట్టు వస్త్రం పరుస్తారు. అవి ఎర్రగా అవుతాయి. ఆమె పాదాలు వద్ద నీరు ఊరుతుంది. ఆ నీరు కూడా ఎర్రగా మారుతుంది. ఆలయం చుట్టూ ఉన్న నదులు, చెరువులో నీరు కూడా ఎర్రగా మారుతుందని చెబుతారు. భక్తులు కోరికలు తీర్చడానికి ఇక్కడ బలులు కూడా ఇస్తారు. దేవాలయ పరిసరాల్లో మొక్కుకున్న మేకపోతులను వదిలేస్తారు. అవి స్వేచ్ఛగా గుడి ప్రాంగణంలో తిరుగుతుంటాయి. కామాఖ్య దేవాలయం లోపలి, బయట 10 మంది దశమహాదేవతలు (విద్యలు, పార్వతి సహచర దేవతలు) కొలువై ఉంటారు. త్రిపుర భైరవి, కాళి, ధూమావతి, కమల భగళా ముఖి, చినమస్తా, తార, భువనేశ్వరి, త్రిపుర, మాతంగి ఉంటారు. వీరు పార్వతి మాత ఎక్కడుంటే ఆమె సమీపంలో ఉంటారు. కామాఖ్యతో సహా వీరు వామాచార (క్షుద్ర)శక్తి దేవతలు. భక్తులు వారిని మనసా పూజిస్తే శత్రుభయం ఉండదు. ప్రత్యర్థిలను నాశనం చేసే శక్తి ఈ దేవతలకు ఉంది. ఉదయం 6 గంటల నుంచి కామాఖ్య


ఎదురుగా కనిపించే గుట్ట మీద ఉమా కమలేశ్వర స్వామి దేవాలయానికి బోటులో వెళ్తున్న భక్తులు

ప్రత్యేక దర్శనానికి విడతల వారీగా 500 రూపాయలు టికెట్లు అమ్ముతారు. సాధారణ దర్శనం కూడా ఉంది. ఇక్కడ కూడా పండాల (పూజారుల) దందా నడుస్తున్నది. ముందు అమ్మ, అయ్య ఉత్సవ విగ్రహాలను ఉంచారు. వెనుక లోపల భూగర్భ సహజ గుహలో లోతుగా ఉన్న ప్రదేశంలో మిణుగు మిణుగు దీపం వెలుగులో కామాఖ్య మాత దర్శనం అవుతుంది. భక్తులు చిన్న చెంబులు తీసుకు వెళితే అక్కడి పాండా అమ్మవారి పాదాలవద్ద గుంటలోని నీరు దానితో ముంచి ఇస్తాడు. ఆ పవిత్ర జలం సర్వపాపాలు హరిస్తుంది. అమ్మవారి గుడిలో ముగ్గురు దశమహాదేవతలు త్రిపుర సుందరి, మాతంగి, కమల కొలువై ఉంటారు. మిగిలిన వారికి ఉప ఆలయాలు ఉన్నాయి. గుడి బయట కాళీ మాత ఉంది. ఆమెకు నడుం వరకూ వస్త్రం కప్పి ఉంటుంది. అలాగే సమీపంలోని కొండమీద భువనేశ్వరి కొలువై ఉంది. భగళాముఖి కూడా సమీపంలోనే ఉంది. భువనేశ్వరి దేవాలయానికి కామాఖ్య గుడి నుంచి మెట్లు ఉన్నాయి. నడవలేనివారు ఆటోలో వెళ్లవచ్చు. అయినా మెట్లు దిగాల్సిందే. భగళాముఖి ఆలయంలో వామాచార(తంత్ర) పూజలు జరుగుతాయి. భగళాముఖి మాత పాదాల వద్ద కూడా నీరు ఊరుతుంది. ఆ కొండల్లో నీరు ఊరడం విచిత్రమే మరి. ఆ నీటితో తల మీద అభికరించుకుని అక్కడే ఉన్న వినాయకుడిని దర్శించుకుంటారు. అలాగే అమ్మవారిని అభిషేకం చేసిన నీరు కొండల మీదుగా బొట్లుబొట్లు పడుతున్నది. అక్కడి నుంచి ఇతర దశమహా విద్య రూపాలను దర్శించి భక్తిపూర్వకంగా వారికి కోరికలు విన్నవించుకుంటారు. బ్రహ్మపుత్ర నది మధ్యలో కొండమీద వెలిసిన ఉమా కమలేశ్వరుని దర్శించుకోవడానికి బోటుపై వెళ్లాలి. నదిమధ్యలో ఉన్న ఉమా కమలేశ్వరుని దర్శించుకునేందుకు మెట్లు ఎక్కి వెళ్లాలి. కొండ మీద మొదట్లో లోహంతో తయారుచేసిన నిలువెత్తు ఆంజనేయుడు స్వాగతం పలుకుతాడు. ఇంకా పైకి వెళితే పరమేశ్వరుడి దేవాలయం ఉంది. శివుడు లోతులో ఉన్నాడు. ఆయనను దర్శించుకుని కొండ దిగి అక్కడి బ్రహ్మపుత్ర నదిలో పుణ్యస్నానాలు చేయవచ్చు. భారతదేశంలోని నదులన్నీ స్త్రీలుగా భావిస్తారు. కేవలం బ్రహ్మపుత్ర మాత్రమే పురుషుడిని భావిస్తారు. అనంతరం బోటు మీద తిరుగు ప్రయాణంలో నదీమతల్లి అందాలను,


గౌహతి కామాఖ్య దేవాలయంలో గుడి లోపల, బయట శిల్పాలు

చుట్టుపక్కల సుందర దృశ్యాలు సందర్శకులను ఆకట్టుకుంటాయి. బ్రహ్మపుత్ర నదిపై రోప్ వే కూడా ఉంది. పురాణగాథ మేరకు పార్వతి తన భర్త దొరికేవరకూ ధ్యానం చేసుకునేందుకు మందిరం కావాలని శివుడిని కోరుతుంది. ఇది చాలా ప్రాచీన దేవాలయం. చాలా సార్లు పునర్నిర్మించారు. దీన్ని డెబుట్టర్ బోర్డు నిర్వహించేవారు. 2015లో సుప్రీంకోర్టు ఆలయం నిర్వహణ సరిహద్దు సమాజ్ కు అప్పగించారు. కామాఖ్య ఆలయానికి ఇతర ఆలయాల కంటే ప్రత్యేకత ఉంది. కోరికలు తీర్చే కామాఖ్య దర్శనానికి భారతదేశం నలుమూలల నుంచి భక్తులు వస్తారు.

**యం.వి.రామారావు,8074129668**

# ఉగ్రవాద మారణహోమం - 55 ఏండ్లలో 12 వేల దాడులు

● టెర్రర్ అటాక్‌లో 20వేల మంది మృతి ● 1980లో తొలి నరమేధం ● త్రిపుర రాజధాని అగర్తల సమీపంలో ఘటన ● 500 మంది బెంగాలీలపై ఘాతుకం ● ఉమ్మడి ఏపీలోనూ ఉగ్రఘాతకం చర్యలు ● కర్నూలు జిల్లాలో రైలు పట్టాల తొలిగింపు ● దర్యాప్తులో బయటపడ్డ లష్కరే కుట్ర ● పహల్గామ్ ఘటనతో మరోసారి యాదిలోకి ● అమరులను గుర్తు చేసుకుంటున్న జనం

అఖండ భారతంలో గడచిన 55 ఏళ్ల ఉగ్రమూకల దుశ్చర్యల చరిత్రలో.. ఇప్పటికి 12,002 ఉగ్రదాడులు జరిగాయి. ఇందులో 20,052 మంది చనిపోయారు. 30,574 మంది తీవ్రంగా గాయపడ్డారు. 1980లో తొలి నరమేధం చోటుచేసుకుంది. త్రిపుర రాజధాని అగర్తలకు సమీపంలోని మండైలో అత్యంత తీవ్ర మారణహోమం జరిగింది. 1980 జూన్ 8వ తేదీన బెరాముర కొండవాలులోని చంపక్ నగర్‌లో తలదాచుకున్న 500 మంది బెంగాలీలను త్రిపుర ఉగ్రవాదులు చుట్టుముట్టి చంపేశారు. ఆ తర్వాత ఇంత పెద్దస్థాయిలో మారణ హోమం చోటు చేసుకోలేదు. 2006 జులై 11వ తేదీన ముంబయిలో ఏడు రైళ్లను దహనం చేసి 209 మందిని ఉగ్రమూకలు పొట్టనపెట్టుకున్నారు. 2008లో ముంబయిలో లష్కరే తొయిబా దాడిలో 171 మంది అమరులయ్యారు. ఇక.. పుల్వామాలో 47 మంది సైనికుల ప్రాణాలు బలితీసుకున్నారు. ఇక.. నిన్న కశ్మీర్‌లోని పెహల్గామ్‌లో ఎంజాయ్ చేయడానికి వచ్చిన టూరిస్టులపై ఉగ్రమూకలు తుపాకీ గర్జించింది. ఈ ఘటనలో 30 మంది చనిపోయారు. ఇట్లా భారత్‌లో 55 ఏళ్లుగా ఉగ్ర మారణహోమం కొనసాగుతూనే ఉంది.

**అవిభక్త ఆంధ్రాలో తొలి ఉగ్ర కుట్ర..**

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో 2002, డిసెంబర్ 21వ తేదీన ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పింది. ఈ ఘటనలో 20 మంది మృతి చెందారు. 80 మంది గాయపడ్డారు. సాధారణంగా దీన్ని రైలు పట్టాలు తప్పిన ఘటనగానే అందరూ భావించారు. కానీ, ఇదొక ఉగ్ర కుట్ర అని తెలిసినా.. సూత్రధారులు, పాత్రదారులు ఎవరో తెలియలేదు. ఇది జరిగిన 13 నెలలకు లష్కరే తొయిబా ఏజెంటు సయ్యద్ అబ్దుల్ నయీమ్ అసలు విషయాన్ని బయటపెట్టాడు.

**ఆ రోజు ఏం జరిగిందంటే..**

కాచిగూడ–బెంగళూరు సిటీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ తెల్లవారుజామున 1:00 గంటకు కర్నూలు జిల్లాలోకి ప్రవేశించింది, అకస్మాత్తుగా రైలు పట్టాలు తప్పింది. ఇంజిన్, ఏడు బోగీలు ట్రాక్ నుంచి పడిపోయి ఒకదానికొకటి ఢీకొన్నాయి. 20 మంది మరణించారు. దాదాపు 80 మంది గాయపడ్డారు, సమీపంలోని గూటి పట్టణంలో ఆసుపత్రికి 30 మంది క్షతగాత్రులను తరలించారు. తొలుత ప్రమాదానికి కారణం తెలియలేదు. ఆర్పీఎఫ్ వైఫల్యంగా అనుమానించారు. కానీ, దర్యాప్తులో రైలు పట్టాను కోసిన బ్లేడ్, ఒక వస్త్రం ఘటనా స్థలిలో దొరికాయి. పథకం ప్రకారం కొన్ని రోజులుగా ఈ కుట్ర జరిగిందని గుర్తించారు. అప్పటికే దేశవ్యాప్తంగా రైళ్ల మార్గాల విధ్వంసమే లక్ష్యంగా 100 దేశీయ ఉగ్రవాద గ్రూపులు పని చేస్తున్న విషయాన్ని బేరీజు వేసుకున్నారు. ఇదొక ఉగ్ర మూక కుట్రగా నిర్ధారణకు వచ్చారు. ఈ దాడి జరిగిన 13 నెలల తర్వాత, హైదరాబాద్‌లో పోలీసులు లష్కరే తోయిబా కార్యకర్త సయ్యద్ అబ్దుల్ నయీమ్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు, 'బ్రెయిన్‌వేవ్ ఫింగర్ ప్రింటింగ్ పరీక్షలో ఇతను దొరికిపోయాడు. ఈ రైలు విధ్వంసం, సాయిబాబా ఆలయంలో ఇద్దరు భక్తులను హతమార్చిన బాంబు దాడిలో నయీమ్ కీలకపాత్రధారిగా దర్యాప్తు సంస్థలు గుర్తించాయి.

**గడచిన పాతికేళ్లల్లో ఉగ్ర నరమేధం**

**మార్చి 2000..** అనంత్‌నాగ్ జిల్లాలో ఛత్తీసింగ్ పొర గ్రామంలో మార్చి 21న దాడి జరిగింది. రాత్రి సమయంలో సిక్కు వర్గం లక్ష్యంగా ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 36 మంది ప్రాణాలు కోల్పోయారు..

**ఆగస్టు 2000 :** అమర్‌నాథ్ యాత్రికులను లక్ష్యంగా చేసుకొని నున్‌వాన్ బేస్ క్యాంప్‌పై ముష్కరులు దాడులకు పాల్పడ్డారు. యాత్రికులు సహా మొత్తం 32 మంది చనిపోయారు.

**జులై 2001:** మరోసారి అమర్‌నాథ్ యాత్రికులే లక్ష్యంగా ఉగ్రవాదులు దాడులు చేశారు. అనంత్‌నాగ్‌లోని శేష్‌నాగ్ బేస్ క్యాంప్‌పై దాడిలో 13 మందిని పొట్టనపెట్టుకున్నారు.

**అక్టోబర్ 2001:** శ్రీనగర్‌లోని జమ్మూకశ్మీర్ అసెంబ్లీ కాంప్లెక్స్‌పై అక్టోబర్ 01న ఉగ్రవాది ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. ఆ ఘటనలో 36 మంది ప్రాణాలు కోల్పోయారు.

**2002:** అమర్‌నాథ్ యాత్రికులే టార్గెట్‌గా చందన్‌వాడీ బేస్ క్యాంప్‌పై ముష్కరులు మళ్లీ దాడికి పాల్పడ్డారు. ఆ దాడిలో 11 మంది చనిపోయారు.

**నవంబర్ 2002:** జమ్మూ–శ్రీనగర్ జాతీయ రహదారిపై దక్షిణ కశ్మీర్‌లోని లోయర్ ముండా ప్రాంతంలో నవంబర్ 23న ఐఈడీ పేలుడులో 19 మంది చనిపోయారు. మృతుల్లో 9 మంది భద్రతా సిబ్బంది, ముగ్గురు మహిళలు, ఇద్దరు చిన్నారులున్నారు.

**మార్చి 2003:** పుల్వామా జిల్లా నందిమార్గ్ గ్రామంలో కశ్మీరీ పండిట్లపై దాడులకు పాల్పడ్డ ఉగ్రవాదులు 24 మందిని ఊచకోత కోశారు. అందులో 11 మంది మహిళలు ఉండగా, ఇద్దరు చిన్నారులున్నారు.

**జూన్ 2005:** పుల్వామాలోని ఓ ప్రభుత్వ పాఠశాల ముందున్న రద్దీ మార్కెట్‌లో జూన్ 13న కారుదాడి జరిగింది. ఇందులో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఇద్దరు విద్యార్థులు, ముగ్గురు సీఆర్‌పీఎఫ్ అధికారులు ఉన్నారు. మరో 100 మందికి గాయాలయ్యాయి.

**జూన్ 2006:** కుల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో తొమ్మిది మంది నేపాల్, బిహార్‌కు చెందిన కూలీలు ప్రాణాలు కోల్పోయారు.

**జూన్ 10 2017:** కుల్గాం ప్రాంతంలోనే అమర్‌నాథ్ యాత్ర బస్సుపై దాడి చేశారు. ఈ అటాక్‌లో ఎనిమిది మంది మరణించారు

**పుల్వామా.. పహల్గాంల్లోనే..**

**పుల్వామా ఎటాక్ 2019 :** 2019 ఫిబ్రవరి 14న పుల్వామాలో జరిగిన దాడి యావత్ దేశాన్ని కలవరపాటుకు గురిచేసింది. సైనికులు వెళ్తున్న వాహనంపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ భయంకర ఘటనలో 40మంది సీఆర్‌పీఎఫ్ సైనికులు మృతి చెందారు. ఈ ఘటనలో ఓ ఉగ్రవాది కూడా హతమయ్యాడు

2024లోనూ జమ్మూకశ్మీర్‌లో అనేక ఉగ్రదాడి ఘటనలు జరిగాయి. పహల్గాంలో పర్యటక జంటపై మిలిటెంట్లు దాడి చేశారు. నవంబర్ 3వ తేదీన శ్రీనగర్‌లో రద్దీగా ఉండే సండే మార్కెట్‌పై గ్రెనేడ్ దాడి చేశారు. ఈ ఘటనలో 12 మంది గాయపడ్డారు.

**2024 ఏప్రిల్ 22 :** పహల్గాం పర్యాటక కేంద్రంలో ఉగ్రవాదులు జరిపిన నరమేధంలో 30 మంది పర్యాటకులు మృతి చెందారు. ఇందులో ఇద్దరు విదేశీయులు ఉన్నారు.

# ఉదయాన్నే ఈ లక్షణాలు కనిపిస్తే మీకు థైరాయిడ్ ఉన్నట్లే.. అస్సలు లైట్ తీసుకోవద్దు

థైరాయిడ్ అనేది గొంతు ముందు భాగంలో ఉండే ఒక చిన్న గ్రంథి.. థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పనిచేయకపోవడం వల్ల, థైరాయిడ్ వ్యాధి వస్తుంది. ఇది మన మొత్తం శరీరాన్ని ప్రభావితం చేస్తుంది. థైరాయిడ్ గ్రంథి శరీరంలో థైరాక్సిన్ (%%4), ట్రైఅయోడోథైరోనిన్ (%%3) వంటి హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. ఇవి శరీర జీవక్రియ, శక్తి స్థాయిలు, ఉష్ణోగ్రత నియంత్రణ, హృదయ స్పందనను నియంత్రిస్తాయి. థైరాయిడ్ కొన్ని నిర్దిష్ట లక్షణాలు.. ఉదయం వేళ శరీరంలో కనిపిస్తాయి.. వీటిని విస్మరించడం మీకు ప్రమాదకరం అని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఉదయం లేవగానే కనిపించే థైరాయిడ్ లక్షణాలు ఏమిటి..? నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి..

**థైరాయిడ్‌లో ఉదయం కనిపించే లక్షణాలు..**

**ఉదయం అలసట – శక్తి లేనట్లు అనిపించడం:**

తగినంత నిద్ర, విశ్రాంతి తీసుకున్న తర్వాత కూడా, థైరాయిడ్ సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులు ఉదయం వేళ అంటే నిద్ర లేచిన తర్వాత అలసట, నీరసంగా ఉంటారు. మీరు ప్రతి ఉదయం బరువుగా, నీరసంగా, అలసటగా అనిపిస్తే అది హైపోథైరాయిడిజం సంకేతం కావచ్చు. దీని అర్థం మీ శరీరంలో థైరాయిడ్ హార్మోన్ లోపం ఉందని గ్రహించాలి.. దీని కారణంగా జీవక్రియ మందగించి శరీరానికి శక్తి అందదని అర్థం.

**ముఖం – కళ్ళలో వాపు:**

మీకు థైరాయిడ్ సమస్యలు ఉంటే, మీరు ఉదయం నిద్రలేచిన వెంటనే మీ కళ్ళు ఉబ్బుతాయి.. మీ కనురెప్పలు భారంగా అనిపిస్తాయి లేదా ముఖం మీద స్వల్పంగా వాపు కనిపిస్తుంది. ఇవి హైపోథైరాయిడిజం లక్షణాలు. ఈ వాపు శరీరంలో ద్రవ అసమతుల్యత కారణంగా వస్తుంది.. ఇది జీవక్రియను కూడా నెమ్మదిస్తుంది.

**పొడి చర్మం – జుట్టు రాలడం:**

శరీరంలో థైరాయిడ్ హార్మోన్ లేకపోవడం వల్ల, చర్మం పొడిగా, నిర్జీవంగా మారుతుంది. మీరు ఉదయం లేచినప్పుడు మీ చర్మం పొడిబారితే లేదా మీ జుట్టు విపరీతంగా రాలిపోవడం ప్రారంభిస్తే, దానిని విస్మరించవద్దు. ఇది హైపోథైరాయిడిజం వల్ల కావచ్చు. ఈ సందర్భంలో జుట్టు బలహీనంగా మారి రాలిపోవడం ప్రారంభమవుతుంది.

**హృదయ స్పందనలో మార్పు:**

థైరాయిడ్ సమస్యలో, ఉదయం హృదయ స్పందనలో మార్పు ఉండవచ్చు. హైపర్ థైరాయిడిజంలో, ఉదయం వేళల్లో హృదయ స్పందన వేగంగా ఉండవచ్చు.. అయితే హైపోథైరాయిడిజంలో ఇది నెమ్మదిగా ఉండవచ్చు. మీరు ఉదయం నిద్రలేచిన వెంటనే మీ ఛాతీలో క్రమరహితంగా లేదా వేగంగా గుండె కొట్టుకుంటున్నట్లు అనిపిస్తే.. అది థైరాయిడ్‌ను సూచిస్తుంది.


**మానసిక స్థితిలో మార్పులు – చిరాకు:**

థైరాయిడ్ హార్మోన్లు మెదడును కూడా ప్రభావితం చేస్తాయి. దాదాపు ప్రతి ఉదయం నిద్ర లేవగానే మీకు చిరాకు, ఆందోళన లేదా నిరాశ అనిపిస్తే, అది శరీరంలో థైరాయిడ్ అసమతుల్యత వల్ల కూడా కావచ్చు. హైపోథైరాయిడిజంలో మానసిక స్థితి తక్కువగా ఉంటుంది.. అయితే హైపర్ థైరాయిడిజంలో భయము %–% ఆందోళన– విశ్రాంతి లేకపోవడం లాంటివి సంభవించవచ్చు.

**కండరాల బిగుతు, బిగుతు లేదా తిమ్మిరి:**

థైరాయిడ్ సమస్యలో, ఉదయాన్నే శరీరం బరువు, బిగుతు లేదా తిమ్మిరి అనుభూతి చెందుతుంది. ముఖ్యంగా థైరాయిడ్ లోపం కారణంగా, కాళ్ళు, చేతుల్లో దృఢత్వం లేదా కండరాలలో తిమ్మిరి అనిపించవచ్చు. హైపోథైరాయిడిజం శరీరంలోని ప్రోటీన్ సమతుల్యతను దెబ్బతీస్తుంది.. దీని కారణంగా ఈ లక్షణాలు కండరాలలో కనిపించడం ప్రారంభిస్తాయి.

# ఐదేళ్లలో రూ.20 లక్షలు: ఈ పోస్టాఫీస్ స్కీమ్ గురించి తెలుసా?



ప్రతి మనిషి తన సంపాదనలో కొంత మొత్తాన్ని భవిష్యత్ కోసం తప్పకుండా దాచుకోవాలి. లేకుంటే ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని కొందరు చిన్న మొత్తాలలో సేవింగ్ చేసుకుంటుంటే.. మరికొందరు పిల్లల చదువులకు, వివాహం లేదా ఇల్లు కొనుగోలు చేయడానికి.. ఇలా కొంత పెద్ద మొత్తంలో కూడబెట్టాలనుకుంటున్నారు. అలాంటి వారికి 'పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ స్కీమ్' మంచి ఎంపిక అవుతుంది.

**5 సంవత్సరాల్లో 20 లక్షలు ఇలా..**

ఐదేళ్లలో పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ స్కీమ్ ద్వారా రూ. 20లక్షలు పొందాలంటే.. నెలకు రూ. 28,100 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఇలా ఐదేళ్లు ఈ పథకంలో డిపాజిట్ చేస్తే.. రూ. 20 లక్షలు చేతికి అందుతాయి. ఈ స్కీమ్ కింద పెట్టుబడిదారు 6.7 శాతం వార్షిక వడ్డీని పొందవచ్చు. ఇది త్రైమాసిక కాంపౌండింగ్ ఆధారంగా ఉంటుంది. అంటే.. వడ్డీ ప్రతి మూడు నెలలకు ఒకసారి మీ మొత్తం పెట్టుబడిన కొంత పెంచుతుంది.

మొత్తం పెట్టుబడి (రూ. 28100 x 60 నెలలు): రూ. 16,86,000
మీ పెట్టుబడికి వడ్డీ: రూ. 3,19,382
మెచ్యూరిటీ మొత్తం: రూ. 20,05,382

రిస్క్ లేకుండా పొదుపు చేయడానికి పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ స్కీమ్ ఉత్తమమైన మార్గం. ఈ ప్లాన్‌ను మీరు నెలకు 100 రూపాయల పెట్టుబడితో కూడా ప్రారభించవచ్చు. గరిష్ట పెట్టుబడి పరిమితి లేదు. ఈ పథకం పూర్తిగా ప్రభుత్వ హామీతో ఉంటుంది, కాబట్టి మీ డబ్బు పూర్తిగా సురక్షితం. వడ్డీ రేట్లలో మార్పులు ప్రతి మూడు నెలలకు సమీక్షించబడతాయి. కాబట్టి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఉద్యోగులు, వ్యాపారాలు చేసేవారు, గృహిణులు అందరూ ఈ పథకం నుండి ప్రయోజనం పొందవచ్చు.

2nd pages.qxd 4/24/2025 8:10 PM Page 5



## ఉగ్రవాద దాడిలో మృతులకు జనసేన - బీజేపీ నివాళి

### స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్ నందు కోవొత్తుల ప్రదర్శన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ , స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పిలుపు మేరకు ఈ దుశ్చర్యను ఖండించి, మృతులకు అనకాపల్లి జనసేన పార్టీ , బీజేపీ నాయకులు మృతులకు సంతాపం తెలియచేస్తూ పట్టణ నాలుగు రోడ్లు కూడలి ( నెహ్రూ చౌక్ ) నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు కోవొత్తుల తో నిరసన ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు దేశంలో అన్ని మతాలు, సంస్కృతులు సమానమని అందరు సోదరా భావంతో జీవిస్తున్న నేపథ్యంలో మతం అడిగి, సైనిక దుస్తుల్లో వచ్చి చంపేయడం అనేది చాలా దుశ్చర్య అని, కచ్చితంగా పోయిన 28 ప్రాణాలకు సంబందించి ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాలని భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని అన్నారు, విశాఖ జిల్లా వాసి అయిన చంద్రమౌళి, రాష్ట్రానికి చెందిన మధుసూదన్ కుటుంబాలతో పాటు మిగిలిన 26 మంది కుటుంబాలకు సానుభూతి తెలియచేసారు, మరొక్కసారి సర్జికల్ స్ట్రైక్ జరగాల్సిన అవసరం ఉంది అన్నారు ఈ నేపథ్యంలో జనసేన పార్టీ పిలుపు మేరకు కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు అని అన్నారు, ఈ రోజు ఉదయం అన్ని పార్టీ కార్యాలయాలపై పార్టీ జెండాను అవనతం చేస్తూ సగం వరకూ దించి ఉంచాలని స్పష్టం చేశారు అని, రేపు పార్టీ కార్యాలయం లో మౌన దీక్ష ఉంటుంది అని శుక్రవారం సాయంత్రం రాష్ట్రవ్యాప్తంగా మానవ హారాలు నిర్వహించి ఉగ్రవాద దాడిని ఖండించాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు , ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, బీజేపీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రాహ్మణులపై కూటమి ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** బ్రాహ్మణ సామాజిక వర్గం పై కూటమి ప్రజాప్రతినిధులు కనీసం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని, వైజాగ్ బ్రాహ్మిన్స్ వెల్ఫేర్ సొసైటీ కావూరు చరణ్ కుమార్ ఆరోపించారు.

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ వారి నిర్వహణలో గాజువాక ఇండస్ట్రియల్ ఎస్టేట్లో కోటి రూపాయల వ్యయంతో తలపెట్టిన లిశుచి ఫుడ్ ప్రొడక్ట్స్లి సంస్థ ప్రారంభోత్సవానికి రాష్ట్ర సహకార శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు తో పాటు విశాఖ నగరానికి సంబంధించిన ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను కూడా అతిథులుగా ఆహ్వానించడం జరిగింది, అయితే ఈ కార్యక్రమానికి మంత్రితో సహా ఒక్క ప్రజా ప్రతినిధి కూడా హాజరు కాకపోవడం బ్రాహ్మణులను కించ పరచడమేనని, కార్యక్రమానికి రావడానికి అంత సమయం లేకపోతే, ఆహ్వానించి నప్పుడే మేము రాలేమని చెప్పినట్లయితే, బ్రాహ్మణ సామాజిక వర్గంలో ఎందరో మేధావులు, పండితులు ఉన్నారని, వారిచే ప్రారంభించుకొనే అవకాశం ఉండేదని , కనీసం గాజువాక పరిధిలో నిర్వహిస్తున్న టువంటి ఈ సంస్థను ప్రారంభించడానికి గాజువాక ఎమ్మెల్యే పళ్ళ శ్రీనివాస్ గాని, గతంలో బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా చేసిన సీతంరాజు సుధాకర్ గాని రాకపోవడం, చాలా అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2014 లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు స్వయంగా స్థాపించిన బ్రాహ్మణ కార్పొరేషన్, బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ పట్ల ప్రస్తుత కూటమి ప్రజా ప్రతినిధులకు ఎంత గౌరవం ఉందో ఈ సంఘటన అద్దం పడుతుందని, పరిస్థితి ఇలాగే ఉంటే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి గట్టి గట్టి సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.

## టైలరింగ్ ముగింపు కార్యక్రమం


**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ఉక్కునగరం శ్రీ సత్యసాయి సేవా సమితి రాజీవ్‌నగర్ మందిర్‌లో ఆర్థికంగా వెనుకబడిన మహిళల కోసం 40 రోజుల ఉచిత టైలరింగ్ కోర్సును భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి నూరవ జన్మదినోత్సవ వేడుకల్లో భాగం గా నిర్వహించింది. రాజీవ్‌నగర్ మందిర్‌లో ఈరోజు జరిగిన ముగింపు కార్యక్రమంలో, శ్రీ సత్య సాయి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా శిక్షణ పూర్తి చేసిన 60 మంది మహిళలకు శిక్షణ పూర్తి చేసిన సర్టిఫికెట్లు జారీ చేయబడ్డాయి. మహిళలకు బ్లౌజ్‌లో కుట్టుపని, వివిధ రకాల గాగ్రా మోడల్స్ & పిల్లల దుస్తులలో తాజా డిజైన్‌లను, అధునాతన కుట్టి లో మెళకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి అపర్ణ, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్(మహిళలు), శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, విశాఖ జిల్లా, శ్రీ జి రామకృష్ణ, కన్వీనర్, ఉక్కునగరం శ్రీ సత్యసాయి సేవా సమితి, పలువురు సీనియర్ ఆఫీస్ బేరర్లు కె.ఎస్.ఎన్.రాజు, పద్మ, DAV సన్యాసిరాజు, జయా గౌరీ కామేశ్వరి, వి.శ్రీనివాస్, జి.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ,ఉక్కునగరం శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జి. రామకృష్ణ, మెరుగైన జీవనోపాధి కోసం కొత్తగా సంపాదించిన నైపుణ్యాలను సద్వినియోగం చేసుకోవాలని ట్రైనీలను ప్రోత్సహించారు. ఇతర నిరుపేద వ్యక్తులకు సహాయం అందించాలని, తద్వారా స్వావలంబన మరియు సేవ యొక్క వెలుగును వ్యాప్తి చేయాలని ఆయన వారికి



పిలుపునిచ్చారు. స్వయం ఉపాధి మరియు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ప్రోత్సహించే చొరవలో భాగంగా ఉచిత కుట్టు శిబిరం నిర్వహించబడింది మరియు ఈ చొరవ శ్రీ సత్యసాయి సేవా సంస్థల మహిళా సాధికారత మరియు నైపుణ్యాభివృద్ధికి నిబద్ధతకు అద్దం పడుతుంది. శ్రీ సత్యసాయి సేవా సంస్థలు వివిధ ఉచిత శిక్షణా కార్యక్రమాల ద్వారా స్థిరమైన జీవనోపాధి కోసం విలువైన నైపుణ్యాలను ఉచితంగా అందిస్తూ , తమ యొక్క నిస్వార్థ సేవ మరియు సామాజిక అభ్యున్నతి లక్ష్యాన్ని కొనసాగిస్తూనే ఉన్నాయి.

## ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపండి

### డి.ఆర్.ఓ., వై. సత్యన్నారాయణ రావు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** ఓటరు జాబితాలో తయారీ ప్రక్రియ లో సమస్యలు, పొరపాట్లు వంటి అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీల నేతలు తమ దృష్టి కి తీసుకురావాలని జిల్లా రెవిన్యూ అధికారి వై సత్యన్నారాయణ రావు సూచించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ వారు ఓటరు జాబితా గురించి ప్రతి నెల రాజకీయ పార్టీల నేతలతో సమావేశాన్ని ఏర్పాటు చెయ్యాలని ఆదేశించిన సందర్భంగా గురువారం కలెక్టర్ కార్యాలయం తన ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల నేతలతో మాసంతపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలోని సమస్యలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లాలనే లక్ష్యంతోనే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని డి.ఆర్.ఓ. తెలిపారు. ఓటరు జాబితాలకు సంబంధించిన అభ్యంతరాలు, సమస్యలు ఉంటే తమకు తెలిపాలన్నారు. ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేసేందుకు, పరస్పర అనుకూలమైన సలహాలు, సూచనలు అందించేందుకు రాజ కీయ పార్టీలకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం కల్పించిన ఈ అవకాశాన్ని రాజకీయ పార్టీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. బూత్ స్థాయి అధికారుల నియామకం, ఓటరు జాబితాలను నాణ్యతగా తయారు చేసేందుకు, మెరుగు పరిచేందుకు మరింత మంది బూత్ స్థాయి అధికారులు, ఎలక్ట్రోరల్ అధికారుల నియామకానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని డి.ఆర్.ఓ. తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల విభాగం సూపరింటెండెంటు, వాసు నాయుడు, ఉప తహసీల్దార్ రవి, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి బి.తాతయ్య బాబు, బిజెపి ప్రతినిధి పి.నాగేశ్వరరావు, వైసీపీ ప్రతినిధి టి.షణ్ముఖ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి కె.హరినాధబాబు, సిపిఎం పార్టీ ప్రతినిధి జి శ్రీ రామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులతో పోరాడిన ధైర్యవంతుడు - సయ్యద్ అదిల్ హుస్సేన్ షా!

### ఆయన కుటుంబానికి కోటి పరిహారం ఇవ్వాలి. హిందూ సమాజ్

**విజయవాడ, (విశాఖ సమాచారమ్):-** జమ్మూ కశ్మీర్‌లోని అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గాంలో మంగళవారం ఉద్విగ్న ఘటన చోటుచేసుకుంది. పర్యాటకులతో కిటకిట లాడుతున్న ప్రాంతంలో ఉగ్రవాదులు ఆకస్మికంగా కాల్పులకు తెగబడ్డారు. ప్రజలంతా ఆందోళనకు గురై భయంతో పరుగులు తీశారు. అయితే అందరూ తప్పిం చుకునే ప్రయత్నం చేసిన వేళ, ఒక వ్యక్తి మాత్రం ధైర్యంగా ఎదుర్కొన్నాడు. అతడే స్థానికుడు సయ్యద్ అదిల్ హుస్సేన్ షా.



అదిల్ షా, పహల్గాం గడ్డి మైదానంలో గుర్రాలపై పర్యాటకులను తీసుకెళ్లే పనిలో ఉన్నాడు. అదే క్రమంలో దాడి జరిగిన సమయంలో, అతడు తన గుర్రంపై పర్యాటకులతో అక్కడే ఉన్నాడు. ఆ ప్రమాదకర పరిస్థితిలో కూడా అతడు ప్రాణాలకు తెగించి ఉగ్రవాదులను ఎదుర్కొన్నాడు. ఓ ఉగ్రవాది చేతిలో తుపాకీని లాక్కొనే ప్రయత్నం చేసినప్పటికీ, ఆ ప్రయత్నంలో అతడు ప్రాణాలు కోల్పోయాడు. సయ్యద్ అదిల్ ధైర్యం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.

ఈ ఉగ్రదాడిలో మొత్తం 28 మంది అమాయకులు మరణించారు. వీరిలో ఇద్దరు విదేశీయులు కాగా, మిగతా 25 మంది భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన వారు. అయితే, ఈ ఘోర ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఏకైక స్థానికుడిగా సయ్యద్ అదిల్ హుస్సేన్ షా నిలిచాడు. అతడి త్యాగం భావోద్వేగానికి గురిచేసేలా ఉంది.

అదిల్ షా కుటుంబం ఇప్పుడిక అతనిపై ఆధారపడింది. అతడి తల్లిదండ్రులు, భార్య, పిల్లలు ఈ సంఘటనతో తీవ్రమైన దుఃఖంలో మునిగిపోయారు. అదిల్ తండ్రి సయ్యద్ హైదర్ షా భావోద్వేగంతో మాట్లాడుతూ, “నా కుమారుడు మంగళవారం పని నిమిత్తం పహల్గాం వెళ్లాడు. మధ్యాహ్నం మూడు గంటల తర్వాత కాల్పుల విషయమై తెలిసి అతడికి ఫోన్ చేశాం. కానీ స్విచ్ఛ్ ఆఫ్ అని చూపించింది. సాయంత్రం నాలుగు యాభైకి మళ్లీ ఫోన్ చేయగా, రింగ్ అయినా ఎవరూ లిఫ్ట్ చేయలేదు. వెంటనే పోలీస్ స్టేషన్‌కి వెళ్లగా, మా కుమారుడు మరణించినట్లు తెలిపారు,” అన్నారు.

అదిల్ షా కుటుంబం ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరుతోంది. దేశం కోసం, అమాయకుల రక్షణ కోసం తన ప్రాణాలను అర్పించిన సయ్యద్ అదిల్ హుస్సేన్ షా జ్ఞాపకం ఎప్పటికీ నిలిచిపోతుంది. ధైర్యం అంటే ఇదే అనేలా దేశమంతా ఆయన సేవలకు గౌరవం తెలుపుతోంది.

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అదిల్ హుస్సేన్ షా దేశభక్తి కి ప్రాణత్యాగానికి అయన కుటుంబానికి 50o50 రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కోటి రూపాయలు ఇవ్వాలని హిందూసమాజం కోరుతోంది. అమర్ రహే అదిల్ హుస్సేన్ షా.

## మత్స్యకార భరోసాకు తరలి వచ్చిన గంగ పుత్రులు



**రాంబిల్లి, (విశాఖ సమాచారమ్):-** మండలం కోటపట్నం గ్రామపంచాయతీ సచివాలయంలో మత్యాకర భరోసాకు ఇ కే వై సి తంబు వేయడానికి మత్స్య కారులు బారీగా తరలి వచ్చారు.

## రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచిన ఎంవిపి భాష్యం విద్యార్థిని




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విడుదలైన ఎస్ ఎస్ సి 2025 ఫలితాల్లో విశాఖపట్నంలోని ఎంవిపి కాలనీ బ్రాంచ్ భాష్యం విద్యార్థులు మార్కుల సునామీ సృష్టించారు. ఈ పరీక్షలకు మొత్తం 113 మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో ఆళ్ల లిఖిత (2504105131) 600 మార్కులకు గాను 599 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం లో విశాఖ జిల్లా లో మొదటి స్థానం సాధించింది. అదేవిధంగా 550 మార్కులకు పైగా 36 మంది, 500 కు పైగా మార్కులతో 68 మంది ఉత్తీర్ణత సాధించారని భాష్యం ఉత్తరాంధ్ర జోన్ ఇంచార్జ్ జీ.వి.ఆంజనేయులు తెలిపారు. అంతేకాకుండా మ్యాథ్స్ విభాగంలో పదిమంది, నూటికి నూరు శాతం మార్పులు సాధించగా 52 మంది 90 మార్కులకు పైగా సాధించారు. సైన్స్ విభాగం లో నూటికి నూరు శాతం మార్కులు ఒకరు సాధించగా 61 మంది 90 పైన మార్కులు సాధించారు. సోషల్ లో తొమ్మిది మంది, తెలుగు లో నలుగురు నూటికి నూరు శాతం మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలు అందించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భాష్యం ఎంవిపి బ్రాంచ్ ప్రిన్సిపాల్ కే.శిల్పా హెచ్ఎం కే.అరుణా లను ఆయన అభినందించారు.

## జడ్పీటీసీ నిధులతో కమ్యూనిటీ హాలుకి శంకుస్థాపన

**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని విజయరామరాజుపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ విజయ్ కుమార్ అభ్యర్థన మేరకు శివాలయమునకు కమ్యూనిటీ హాలు కావాలని జిల్లా జడ్పీటీసీ ల ఫోరమ్ అధ్యక్షులు దొండా రాంబాబు ని కోరగా జిల్లా పరిషత్ నిధుల నుండి ఐదు లక్షలు నిధులు మంజూరు చేశారు. గురువారం జడ్పీటీసీ రాంబాబు చేతులు తో కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ విజయకుమార్, వైస్ ప్రెసిడెంట్ జగన్నాథరావు, మాజీ కోపరేటివ్ చైర్మన్ ఎల్లపు గోవింద్, స్కూల్ వైస్ చైర్మన్ శరగడం వెంకట అప్పారావు, పెంటకోట కృష్ణ, పెంటకోట గణేషు, బిశెట్టి నాగేశ్వరరావు, బీశెట్టి




వెంకట జగ్గారావు, శరగడం ఆదిబాబు, డాక్టర్ మాలక్ష్మి నాయుడు, బొడ్డేటి నూక అప్పారావు, ఎల్లపు చిరంజీవి, గ్రామ పెద్దలు, గ్రామ వైస్సార్సీపీ నాయుకులు ప్రజలు పాల్గొన్నారు.

## విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

### డీఎస్సీ/టెట్ - చరిత్ర

### సామ్రాజ్యాలు - గణతంత్రాలు - ఆవిర్భావం



1. గణ రాజ్యాల్లో ముఖ్యమైన తెగలు?
ఎ) శాక్య బి) లిచ్ఛావి సి) మల్ల డి) వైదేహి ఇ) ఆర్య
1) ఎ, బి, సి 2) ఎ, బి, డి 3) ఎ, బి, సి, డి 4) ఎ, బి, సి, డి, ఇ

2. జన, జనపదం ఏ భాషాపదాలు?
1) తెలుగు 2) సంస్కృతం 3) హిందీ 4) అరబిక్

3. గ్రామాలు, పట్టణాల సమూహాలను ఏమంటారు?
1) నగరాలు 2) జనపదాలు 3) మహాజన పదాలు 4) 2, 3

4. దక్షిణ భారతదేశంలోని ఏకైక మహాజనపదం?
1) అస్మక 2) ఉజ్జయిని 3) కురు 4) తక్షశిల

5. మహాజనపదాల గురించి పురాతత్వ అన్వేషణ జరిగిన ప్రాంతాలు ఏవి?
ఎ) హస్తినాపుర బి) అత్రంజిఖేరా సి) కోశాంబి డి) పాటలీపుత్ర ఇ) అహ్మదాబాద్
1) ఎ, బి, డి 2) ఎ, బి, సి, డి 3) సి, డి, ఇ 4) ఎ, సి, ఇ

6. అన్ని జనపదాల కంటే ఉత్తరాన ఉన్న జనపదం?
1) కురు 2) మగధ 3) కోసల 4) కాంభోజ

7. గోదావరి నది తీరాన నెలకొన్న జనపదం?
1) ఛేది 2) అస్మక 3) ఉజ్జయిని 4) మత్స్య

8. గృహపతి అంటే?
1) గ్రామ పెద్ద 2) భూ యజమాని 3) భర్తు 4) కూలి

9. పొలంలో, ఇంటిలో పనిచేసే వేతన జీవులను ఏమంటారు?
1) గృహపతి 2) భర్తుకా 3) భరు 4) కూలి

10. మహాజనపదాల్లో భూమిశిస్తు ఎన్నో వంతు చెల్లించేవారు?
1) 1/3వ 2) 1/5వ 3) 1/6వ 4) 1/10వ

11. గంగానదికి ఇరువైపులా విస్తరించిన రాజ్యం ఏది?
1) మగధ 2) తక్షశిల 3) అస్మక 4) కంబోడియా

12. కిందివాటిని జతపరచండి.

| ఎ | బి |
| --- | --- |
| 1) గణ | ఎ) ప్రత్యేకమైన కుండలు |
| 2) సంఘ | బి) భూమిశిస్తు |
| 3) భాగ | సి) సమాన హెూదా |
| 4) పెయింటెడ్ గ్రేవేర్ | డి) శాసనసభ |

1) 1-సిబీ 2-డిబీ 3-బిబీ 4-ఎ
2) 1-బిబీ 2-డిబీ 3-ఎబీ 4-సి
3) 1-డిబీ 2-బిబీ 3-ఎబీ 4-సి
4) 1-సిబీ 2-ఎబీ 3-బిబీ 4-డి

13. గణతంత్ర ప్రభుత్వాన్ని కలిగిన రాజ్యం ఏది?
1) మగధ 2) వజ్జి 3) కోసల 4) అస్మక

14. ప్రపంచాన్ని జయించాలనుకున్న అలెగ్జాండర్ భారతదేశంలో ఏ నది వరకు మాత్రమే వచ్చి వెనుతిరిగాడు?
1) గంగా 2) బ్రహ్మపుత్ర 3) జీలం 4) బియాస్

15. మగధ రాజ్యంలో ఏ ప్రాంతంలో ఇనుప ఖనిజ నిక్షేపాలు ఉండేవి?
1) తూర్పు భాగం 2) దక్షిణ భాగం 3) ఉత్తర భాగం 4) పశ్చిమ భాగం

16. గాంధార శిల్పకళ ఏ మహాజనపదం చుట్టూ మాత్రమే అభివృద్ధి చెందింది?
1) తక్షశిల 2) మగధ 3) కాశీ 4) కోసల

17. గాంధార శిల్ప కళ ఏ కళతో ప్రభావితమైంది?
1) రోమ్ 2) అరబిక్ 3) పర్షియన్ 4) గ్రీకు

18. మహాజనపదాల్లో అన్నింటి కంటే బలమైన రాజ్యం ఏది?
1) కురు 2) పాంచాల 3) అంగ 4) మగధ

19. గాంధార జనపదం ఏ నదీతీరాన నెలకొని ఉంది?
1) సింధూ 2) గంగా 3) బ్రహ్మపుత్ర 4) యమున

20. మహాజనపదాలు ఎన్ని?
1) 12 2) 16 3) 14 4) 18

21. మగధ రాజధాని నగరం?
1) శోతివతి 2) రాజగృహ 3) విరాటనగరం 4) పూంచా

1-3, 2-2, 3-4, 4-1, 5-2, 6-4, 7-2, 8-2, 9-2, 10-3, 11-1, 12-1, 13-2, 14-4, 15-2, 16-1, 17-4, 18-4, 19-1, 20-2, 21-2

By Dr.P.V.Ram, Visakhapatnam. 9553574250
(Visakha Samacharam)

## పది ఫలితాలలో మండలానికి సర్పంచ్ కుమారుడు ప్రథమం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):-** మండలానికి చెందిన గుడ్డిప గ్రామ సర్పంచ్ గుమ్మాల గణేశ్వరరావు కుమారుడు 10వ తరగతి పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు 588 సాధించి మండలంలో ప్రథమ స్థాయిలో నిలిచినందున మండల సీనియర్ నాయకులు మరియు జె.కె.ఇన్ఫ్రా ఎస్టేట్స్ ఎం.డి కంచిపాటి జగన్నాధరావు మంచి మార్కులు సాధించిన విద్యార్థిని అభినందించి శాలువాతో సత్కరించారు.

## కుంకుమపువ్వు

కాశ్మీరంలోనే కుంకుమ పువ్వెందుకు పూస్తుందో నాకర్థమైపోయింది !

అక్కడ ఉన్నట్టుండి
పాకే పాకే పసిబిడ్డ
నెత్తురు ముద్దై పోతుంది

సామగానం చేసే
కాశ్మీరీ పండితుల కంఠాల్లోంచి
వేదం ఆగి - రుధిరం బైటికొస్తుంది

అక్కడ రేపు పల్లకీ లెక్కి
ఊరేగాల్సిన పెళ్ళికొడుకులు
ఇవాళే పాడెక్కుతారు.

ఆ లోయలో
హిమాలయాలు సైతం
మూర్తీభవించిన
వైధవ్యాల్లా ఉంటాయ్.

భరతమాత కిరీటం
వారసుకునీ
నిరంతరం అక్కడ
నెత్తురోడుతూ ఉంటుంది !
బుద్ధుడు కూడా
కళ్ళూ నోరూ మూసుకుని
మళ్ళీ అంతర్ముఖుడౌతాడు !!

**తనికెళ్ళ భరణీ**

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):-** తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా గురువారం నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం సిఐటియు రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించాము. ఈ సందర్భంగా భవననిర్మాణ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. అప్పారావు రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు ద్వారా గత అనేక సంవత్సరాలుగా అమలవుతున్న సంక్షేమ పథకాలను ఆపేస్తూ గత వైసిపి ప్రభుత్వం 1214 మెమో జారీచేసింది. ఫలితంగా లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారు.

భవన నిర్మాణ కార్మికులకు అన్ని రాష్ట్రాల్లో బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి.

మొన్నటి వరకు కలిసి వున్న తెలంగాణా రాష్ట్రంలో కూడా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. వివిధ రాష్ట్రాల్లో ఇప్పటి వరకు అమలవుతున్న సంక్షేమ పథకాలకు అదనంగా కొత్త పథకాలు ప్రారంబించి అమలుచేస్తున్నారు. మన రాష్ట్రంలో మాత్రం 1214 మెమో ఇచ్చి అమలువుతున్న సంక్షేమ పథకాలు ఆపివేశారు. ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో బావుండర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేస్తామని చెప్పి నేటికీ 11 నెలలు కావస్తున్నఇప్పటి బోర్డు పునరుద్ధరణ బాగున్నారు మన కార్మికుల సంక్షేమ బోర్డులో ఉన్న సభ్యులకు ప్రమాదాలు జరిగిన పిల్లల స్కాలర్షిప్లు, సంక్షేమ పథకాలు ఏవి అమలు కాకుండా ఉన్నాయి చనిపోయిన వారికి రావాల్సిన ఇన్సూరెన్స్ కూడా నేటికీ చెల్లించడం లేదు. కూటమి ప్రభుత్వ ఇచ్చిన హామి అమలు చేసి రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించి,సంక్షేమ పథకాలను అమలు చెయ్యలని డిమాండ్ చేశారు. బాగున్నా నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి అప్పలనాయుడు, సిహెచ్ .రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర, కొండబాబు, నర్సింగరావు, అప్పల రమణ తదితరుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్లో వినతి పత్రం అందజేశారు.

# కాశ్మీర్ లో ఉగ్రదాడి అత్యంత హేయమైన చర్య

## నర్సీపట్నం బిజెపి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):-** జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గామ్ లో పర్యాటకులపై ఉగ్రవాదుల అమానుష దాడి అత్యంత హేయమైన చర్య అని నర్సీపట్నం బిజెపి సీనియర్ నాయకులు కాళ్ల సుబ్బారావు అన్నారు. ఈ దాడిని ఖండిస్తూ మృతులకు నివాళిగా నర్సీపట్నంలో బిజెపి ఆధ్వర్యంలో శాంతియుతంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ, భారతదేశంలో సగటు హిందువులకు జీవించే హక్కు లేకుండా చేస్తున్న విదేశీ ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాలకు, ప్రేరేపిస్తున్న శక్తులను ప్రభుత్వం కఠినంగా అణిచివేసి దేశంలో ప్రజలకు భద్రత కల్పించాలన్నారు . బిజెపి నర్సీపట్నం మండల అధ్యక్షులు బోలెం శివ మాట్లాడుతూ, అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడం చాలా దురదృష్టకరమని కనీసం జాలి దయ లేకుండా వారి ప్రాణాలు తీయడం చాలా బాధాకరమన్నారు . అసెంబ్లీ కో కన్వీనర్ వెలగా జగన్నాథ్ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ నుంచి మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిందాడ నూకేశ్వరరావు, లాయర్ విజయ ప్రసాద్, దార్ల స్వాములింగాచారి, సూర్య ప్రకాష్, కామేశ్వరరావు, మళ్ల పృధ్వీరాజ్, పల్లా గోవిందు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై డ్రోన్ నిఘా

## డీఎస్పీ పర్యవేక్షణలో డ్రోన్ కెమెరాతో పలు ప్రాంతాల పరిశీలన



**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):-** జిల్లా ఎస్పీ ఆదేశాలతో, నర్సీపట్నం డి.ఎస్.పి.పి శ్రీనివాసరావు పర్యవేక్షణలో పట్టణ సీఐ జి.గోవిందరావు ఆధ్వర్యంలో నర్సీపట్నం పట్టణ ఎస్సైలు , సిబ్బంది, కోటవురట్ల ఎస్సై మరియు నర్సీపట్నం రూరల్ సర్కిల్ సిబ్బందితో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద బొడ్డేపల్లి ఏరియా, ఎస్సీ కాలనీ, తెరిసా కాలనీ ఆర్టీసీ కాంప్లెక్స్, శివపురం మరియు పట్టణ శివారు ప్రాంతాలలో బుధవారం సాయంత్రం డ్రోన్ల సహాయంతో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ గోవిందరావు మాట్లాడుతూ, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ చేస్తూ, అక్కడ నివసిస్తున్న ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల ఆదేశాలతో చర్యలు చేపడుతున్నామన్నారు. దీంట్లో భాగంగానే బహిరంగ ప్రదేశాలలో మద్యపానం చేసే వారికి, గంజాయి సేవించు వారికి, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారి పై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐలు జె రమేష్, ఉమామహేశ్వరరావు, కోటవురట్ల ఎస్సై రమేష్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి సోషల్ యాక్టివిస్ట్ అండగా " వాసుపల్లి"

- కోర్టు ఖర్చులకు రూ.5 వేలు అందజేత
- కూటమి నేతల పై పోస్ట్ లు పెట్టారనే నెపంతో అతని పై వన్ టౌన్ లో కేసు
- స్టేషన్ జామీను ఇప్పించిన వాసుపల్లి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** వైసిపి కార్యకర్తలకు విశాఖ దక్షిణ మాజీ వాసుపల్లి గణేష్ కుమార్ అండగా ఉంటున్నారు.

ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా అది తన కష్టంలా భావించి ముందుంటున్నారు.

తన పరిధి మీద వారికి సహాయం చేస్తున్నారు. అన్ని విధాలుగా వారికి అండగా నిలుస్తున్నారు. ఇటీవల గుడివాడ కి చెందిన వైసిపి సోషల్ యాక్టివిస్ట్ నక్కెళ్ళ శ్యామ్ కూటమినేతలపై తప్పుడు ప్రచారం చేశారనే అభియోగంతో అతనిపై విశాఖలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకోవడం జరిగింది.

సమాచారం తెలుసుకున్న వాసుపల్లి గణేష్ కుమార్ స్థానిక నాయకులకు కార్యకర్తలకు సమాచారం చేరవేసి అప్రమత్తం చేశారు. వారిని స్టేషన్ కి పంపించారు. వాసుపల్లి చొరవతో అతనిని బయటకు తీసుకొచ్చారు.

104 ఏరియాలోని తన కార్యాలయంలో కోర్టు ఖర్చుల నిమిత్తం రూ. 5 వేలును నక్కెళ్ళ శ్యామ్ అందజేశారు.

**కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు**

మంచి పాలన అందించాలని ప్రజలు కూటమి ప్రభుత్వానికి అధికారం కట్టబెడితే ఈ ప్రభుత్వం మాత్రం కక్ష సాధింపు చర్యలు టార్గెట్గా పాలన సాగిస్తుందని వాసుపల్లి గణేష్ కుమార్ ఆరోపించారు.

వైసీపీ నాయకులు అలాగే వైసిపి కార్యకర్తల పై తప్పుడు కేసులు బనాయిస్తూ అక్రమంగా అరెస్టులు చేస్తుందని దుయ్యబట్టారు.

రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి వైసిపి నాయకులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం సరైనది కాదని చెప్పారు.

ప్రజలు అంత గమనిస్తున్నారని పరిస్థితులు అనేవి ఒకేలా ఉండమని తప్పకుండా వచ్చే ఎన్నికల తర్వాత తమ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని తెలిపారు.

పోలీసులు కూడా కూటమినేతలు చెప్పినట్లు కాకుండా ధర్మంగా వ్యవహరించాలని కోరారు.

# 7 గురు మానసిక రోగులకు అండగా ఏయుటిడి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విశాఖ ప్రభుత్వ మానసిక ఆసుపత్రిలో వ్యాధి నుంచి కోలుకున్న మానసిక రోగులు 5 గురు మగవాళ్ళను ఇద్దరు ఆడవాళ్ళను డిశ్చార్జి తీసుకుని మొత్తం 7 మందిని ఏయూటీడి జీవియంసి టి.యస్.ఆర్ కాంప్లెక్స్ నిరాశ్రయ వసతిగృహాలకు తరలించడం జరిగింది అని ప్రగడ వాసు తెలిపారు.వీరిలో గీత (41), మమ్మని (25), అశోక్ బిశ్వాల్ (40), రాజ్ సిరుపురాజ్ (32), రాంబిహారి (35), సుధీర్ (29), శంకర్ (52) ఉన్నారు. వీరిని కుటుంబ సభ్యులు ఎవ్వరూ తీసుకుని వెళ్ళడానికి రాకపోవడంతో ఏయూటీడి సంస్థ స్వచ్ఛందంగా ముందుకొచ్చింది అని,షెల్టర్ లో పెట్టి, వారిచేత మందులు వాడిస్తూ, పూర్తి వివరాలు తెలుసుకుని శ్రద్ధా ఫౌండేషన్ సహకారంతో కుటుంబ సభ్యులకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నట్లు సంస్థ కార్యదర్శి ప్రగడ వాసు తెలిపారు. వైద్య సిబ్బందితో పాటు శ్రద్ధా సోషల్ వర్కర్స్ గౌతం మరియు హరీష్ పాల్గొన్నారు.

# శ్రీ హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో జరగనున్న శ్రీ హనుమాన్ శోభాయాత్రను ప్రతి హిందువు విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి. డి నాయుడు కోరారు.స్థానిక వెంకటేశ్వర హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటైన మీడియా సమావేశంలోఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా డి.డి నాయుడు, జిల్లా కార్యదర్శి ఆరవెల్లి సాయి ప్రదీప్, మాట్లాడుతూ ఈనెల 26 శనివారం ఈ శోభాయాత్ర సుంకరమెట్ట జంక్షన్ శ్రీ సూర్యనారాయణ దేవాలయం నుండి శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ధ్వజారోహణంతో కార్యక్రమం ప్రారంభం అవుతుందని, పట్టణమంతా కాషాయం కప్పుకునేలా శోభాయమనంగా జరుగుతుందన్నారు. స్థానిక శారదా వద్ద గంగా హారతులు కార్యక్రమంతో ముగుస్తుందన్నారు.

ఈ శోభాయాత్రలో అయోధ్య రథం, రెండు హనుమాన్ విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి జంగారెడ్డిగూడెం చెందిన అనగా నంద స్వామీజీ , విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టపల్లి ఈశ్వరరావు పాల్గొంటారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ నగర సంఘ చాల క్ విల్లూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ యువతకు సనాతన ధర్మం, హిందూ మత ఉన్నత్యాన్ని తెలిపేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ప్రముఖ శిల్ప కళాకారుడు కామదేను ప్రసాద్ మాట్లాడుతూ శోభాయాత్రలో కను రూపొందించిన 9 అడుగుల హనుమాన్ విగ్రహం చోటు చేసుకుంటుంది అన్నారు. సమావేశంలో విశ్వ హిందూ పరిషత్ అనకాపల్లి అధ్యక్షుడు నుదురుపాటి తాతాజీ,. హిందూ ధర్మ రక్షా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొణతాల అప్పలరాజు, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రతినిధి శ్రీకాళహస్తి, విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి సరిసా సింహాచలం, ఉపాధ్యక్షులు కోలపర్తి కన్నబాబు, అంతర్వేది బాబు, ఆదారి రాజు , పూజ్యం నాగబాబు, ఆళ్ల ప్రవీణ్ కుమార్, కుంచా చిన్న, మార్టూరు నూకు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన మౌన దీక్షతో నివాళి

## జనసేన పార్టీ అనకాపల్లి కార్యాలయం లో నిరసన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ పెహలగామె ప్రాంతంలో పర్యాటకుల పై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చాడాన్ని తీవ్రంగా ఖండిస్తూ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ , స్థానిక శాసనసభ్యులు, మాజీమంత్రి కొణతాల రామకృష్ణ పిలుపు మేరకు ఈ దుశ్చర్యను ఖండించి, మృతులకు సంతాపం తెలియచేస్తూ అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయం లో మౌన దీక్ష చేపట్టడం జరిగింది, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాకిస్తాన్ భారతదేశం పై తన అక్కసుని మరొక్కసారి చూపించింది అని, ధైర్యంగా ఎదుర్కొలేక దొంగ దారిన సైనిక దుస్తుల్లో అమాయకమైన పర్యాటకులను పొట్టన పెట్టుకోవడం చాలా దారుణం అని, పాకిస్తాన్ తో దౌత్య సంబంధాలు తెంచుకోవాలి అనే భారత ప్రభుత్వం నిర్ణయం సమర్థించదగినది అని అన్నారు, ఉగ్రవాదానికి సహకరిస్తున్న వారిని సైతం ఏరి పారెయాల్సిన అవసరం ఉంది అని ఇప్పటికి ఐనా పాకిస్తాన్ వాదానికి, కాశ్మీర్ పాకిస్తాన్ భూ భాగం అని కొద్ది మంది ఈ దేశంలో ఉండి మాట్లాడుతున్న వారు బుద్ధి తెచ్చుకోవాలి అని అన్నారు,దేశ సమగ్రతకు, శాంతికి భంగం కల్గించే వారికీ సరైన గుణపాఠం చెప్పాలని అన్నారు ఈ సందర్భంగా నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన వ్యక్తం చేసారు.

# ఏరియా ఆసుపత్రిని సందర్శించిన కమిటీ సభ్యులు

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించిన స్పీకర్ అయ్యన్న సతీమణి పద్మావతి



**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):-** సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మానస పుత్రిక నర్సీపట్నం ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు,కౌన్సిలర్ చింతకాయల పద్మావతి సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ సుధాశారదతో కలిసి డయాలసిస్ వార్డును, ఇతర వార్డులను సందర్శించి అక్కడ రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో పారిశుద్యం గురించి ఆరా తీశారు.రోగులకు మెరుగైన సేవలు అందించాలని, పారిశుద్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. అనంతరం ఆసుపత్రి ల్యాబ్ లో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు చింతకాయల రాజేష్, ధనిమిరెడ్డి మధు, లంక ప్రసాద్, డాక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేరేడు బంధ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి

## జ్వరాలతో ఇబ్బంది పడుతున్న 13 మంది చిన్న పిల్లలు





**రావికమతం, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని చీమలపాడు పంచాయతీ కొండ శిఖర పి వి టి జి కొందు గిరిజన గ్రామంలో 14 కుటుంబాలు వారు జీవనం సాగిస్తూ ఉన్నారు.మూడు రోజుల నుండి జ్వరాలతో చిన్నారులు బాధపడుతున్నారు.ఈ గ్రామానికి ఆశా కార్యకర్త లేరు, అంగన్వాడి సెంటర్ కూడా లేదు.జడ్ జోగంపేట స్కూల్ కి రాను పోను నడుచుకొని ఆరు కిలోమీటర్లు వెళ్లడంతో ఎండలో తో ఈ పిల్లలు అనేక ఇబ్బందులు గురవుతున్నారు.ఇప్పటికే నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ లో కిలో ప్రభాస్ వైద్యం పొందుతున్నారు. మిగిలివారు గ్రామంలోని పాంగి అభిషేక్, కిల్లో సుందర్రావు,డిప్పల శివాజీ,కిల్లో కమల సేదరి,రత్నం,పాంగి సాయి,కిలో ప్రభాస్, వీరంతా నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ లో వైద్యం పొందుతున్నారు.గొల్లూరు భాస్కరరావు,పాంగి అంకిత,సేదరి రష్యా, సేదరి బంజి బాబు,డిప్పల విష్ణు,పాంగి వసంత వీరు గ్రామంలో జ్వరాల తో బాధపడుతున్నారు. ఈ గ్రామం రెవెన్యూ రికార్డులో లేకపోవడంతో మలేరియా స్ప్రింగ్ కూడా లేదు,దీంతో దోమలు విజృంభిస్తున్నాయి,దీంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.

తక్షణమే జిల్లా ఉన్నత స్థాయి అధికారి గ్రామాన్ని సందర్శించి ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు, పాంగి చంద్రయ్య,గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పి వి టి జి సంఘం అధ్యక్షులు గేమిలి వాసు తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయకపోతే డోలీలతో పి.హెచ్.సి కేంద్ర వద్ద ఆందోళన నిర్వహిస్తాం అని,తక్షణమే జిల్లా కలెక్టర్ ఈ గ్రామాన్ని సందర్శించి సంబంధిత చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రవీణ్ కుమార్ను అభినందించిన కార్పొరేటర్



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 79 వ వార్డు లంకెలపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి కరిల ప్రవీణ్ కుమార్ పదో తరగతి ఫలితాల్లో 586 మార్కులు సాధించిన సందర్భంగా కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ గురువారం సాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రౌతు నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇవీఎం గోదామును తనిఖీ చేసిన

# డి.ఆర్.ఓ. వై. సత్యన్నారాయణ రావు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఇవిఎమ్) గోదామును జిల్లా రెవెన్యూ అధికారివై సత్యన్నారాయణ రావు తనిఖీ చేశారు. మాసంతపు తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్.పి. కార్యాలయం ఆవరణలో గల ఈవీఎం గోదామును గురువారం ఉదయం జిల్లా రెవిన్యూ అధికారి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేసి అక్కడ భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి షేక్ అయిషా, జిల్లా ఎన్నికల విభాగం సూపరింటెండెంటు వాసు నాయుడు, అనకాపల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్, పి నాగేశ్వరరావు, తెలుగు దేశం పార్టీ ప్రతినిధి బి.తాతయ్య బాబు, బిజెపి ప్రతినిధి పి.నాగేశ్వరరావు, వైసీపీ ప్రతినిధి టి.షణ్ముఖ, ఆప్ పార్టీ ప్రతినిధి కె.హరినాధబాబు, సిపిఎం పార్టీ ప్రతినిధి జి శ్రీ రామ్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట కరపత్రాల విడుదల



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):–** స్థానిక అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి విగ్రహ, యంత్ర పునఃప్రతిష్ఠ కర పత్రాలను సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో విడుదల చేశారు. శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం ఆధ్వర్యంలో వచ్చేనెల 6 నుండి 8 వరకు ఈ పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరుగ నున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శ్రీమతి పద్మావతి దంపతులు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, సువర్ణ దంపతులు, మున్సిపల్ కౌన్సిలర్ రాజేష్ దివ్యశ్రీ దంపతులు పాల్గొననున్నట్లు ఆలయ సేవాసంఘం వెల్లడించింది. వచ్చే నెల 6 నుండి 8 వరకు మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు, ఆవాహనాలు, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 8వ తేదీ మధ్యాహ్నం మధ్యాహ్నం భారీ అన్నసమారాధన కార్య క్రమం నిర్వహించనున్నారు.

## ముత్యాలమ్మ జాతర విజయవంతానికి సహకరించండి

### ఎంపీపీ అనూష దేవి, జెడ్పీటీసీ బాలయ్య



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):–** మన్యం ఆరాధ్య దైవం, చింతపల్లి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతరకు ప్రతి ఒక్కరూ సహకరించి జయప్రదం చేయాలని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ నేటి నుంచి (24 నుంచి 27 వరకు) ఆదివారం వరకు నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్న చింతపల్లి గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి జాతరను కుల, మతాలకతీతంగా ప్రతి ఏటా గంధమావాస్యను పురస్కరించుకొని నిర్వహించే ఈ జాతర కు అత్యధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు విచ్చేస్తారని, ఈ జాతర విజయవంతం అన్ని వర్గాల ప్రజలు, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, పోలీసులు, ఉత్సవ కమిటీ సమన్వయంతో నిర్వహించే ఈ జాతరకు వేల సంఖ్యలో వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వైస్ ఎంపీపీ గోపీనాయక శారద, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు చిందాడ జయలక్ష్మి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ దినోత్సవం



**తాళ్ళపూడి, (విశాఖ సమాచారమ్):–** పెద్దేవం గ్రామ పంచాయతీలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం పంచాయతీ కార్యదర్శి హసీనా బేగం ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా ఉప సర్పంచ్ తోట రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్క్స్, సచివాలయం సిబ్బంది, హెల్త్ మరియు డ్వాక్రా మహిళలు ఉన్నారు

## ఉగ్రవాద దాడిలో మృతులకు జనసేన మౌన దీక్షతో నివాళి

### జనసేన పార్టీ అనకాపల్లి కార్యాలయం లో నిరసన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):–** జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ పెహలగామె ప్రాంతంలో పర్యాటకుల పై ఉగ్రవాదులు దాడీ చేసి 28 మందిని హతమార్చాడాన్ని తీవ్రంగా ఖండిస్తూ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే, మాజీమంత్రి కొణతాల రామకృష్ణ పిలుపు మేరకు ఈ దుశ్చర్యను ఖండించి, మృతులకు సంతాపం తెలియచేస్తూ అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయం లో మౌన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాకిస్తాన్ భారతదేశం పై తన అక్కసుని మరొక్కసారి చూపించింది అని, ధైర్యంగా ఎదుర్కొలేక దొంగ దారిన సైనిక దుస్తుల్లో అమాయకమైన పర్యాటకులను పొట్టన పెట్టుకోవడం చాలా దారుణం అని, పాకిస్తాన్ తో దౌత్య సంబంధాలు తెంచుకోవాలి అనే భారత ప్రభుత్వం నిర్ణయం సమర్ధించదగినదని అన్నారు. ఉగ్రవాదానికి సహకరిస్తున్న వారిని సైతం ఏరి పారెయాల్సిన అవసరం ఉందని ఇప్పటికైనా పాకిస్తాన్ వాదానికి, కాశ్మీర్ పాకిస్తాన్ భూ భాగం అని కొద్ది మంది ఈ దేశంలో ఉండి మాట్లాడుతున్న వారు బుద్ది తెచ్చుకోవాలని అన్నారు, దేశ సమగ్రతకు, శాంతికి భంగం కల్గించే వారికీ సరైన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ సందర్భంగా నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన వ్యక్తం చేసారు.

# స్పెషల్ ఒలంపిక్స్ పోటీలకు ఎంపికైన దివ్యాంగ విద్యార్థిని

### 100 మీటర్ల పరుగు పందెం లో తృతీయ స్థానం సాధించి కాంస్య పతకాన్ని దక్కించుకున్న కొత్తకోట దివ్యాంగ విద్యార్థి మల్లేటి ఆనంద్



**రావికమతం, (విశాఖ సమాచారమ్):–** ఆంధ్ర ప్రదేశ్ సమగ్ర శిక్ష మరియు స్పెషల్ ఒలంపిక్ భారత్ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడలో జరుగుచున్న రాష్ట్రస్థాయి స్పెషల్ ఒలంపిక్స్ భారత్ 2025 దివ్యాంగుల క్రీడా పోటీల్లో రావికమతం మండలం చినపాచిల గ్రామానికి చెందిన మానసిక దివ్యాంగ విద్యార్థిని నక్కరాజు బాల సరస్వతి " బోసి " గేమ్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొంది రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి బి. శ్రీనివాసరావు రావు మరియు సమగ్ర శిక్ష రాష్ట్ర అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి , రాష్ట్ర సమగ్ర శిక్ష సహిత విద్య కోఆర్డినేటర్ అన్నపూర్ణ చేతుల మీదుగా వెండి పతకం మరియు సర్టిఫికెట్ను అందుకొని ఈ సంవత్సరం జూలై నెలలో చత్తీస్ గడ్ లో జరగబోవు జాతీయ స్థాయి దివ్యాంగుల స్పెషల్ ఒలంపిక్ భారత్ క్రీడా పోటీలకు ఎంపికైందని మేడివాడ స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయులు బొడ్డు మహాలక్ష్మి నాయుడు తెలిపారు.

మేడవాడ హై స్కూల్ స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ – సమగ్ర శిక్ష ప్రాజెక్టు, మరియు స్పెషల్ ఒలింపిక్ భారత్ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడలోని హీల్ పారడైజ్ స్కూల్, తోటపల్లి నందు రాష్ట్రస్థాయి స్పెషల్ ఒలింపిక్ భారత్ – 2025 క్రీడా పోటీలు ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు మేదో వైకల్యం, ఆటిజం, డౌన్ సింద్రోమ్, మస్తిష్క పక్షవాతం వైకల్యాలు గల ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు నిర్వహించడం జరిగింది అని అన్నారు.

మన రాష్ట్రం నుండి వివిధ క్రీడా పోటీల నుండి జాతీయస్థాయి స్పెషల్ ఒలంపిక్ భారత్ క్రీడా పోటీలకు 14 మంది ఎంపిక కావడం జరిగిందని, అందులో మన రావికమతం మండలం దివ్యాంగ విద్యార్థిని నక్కరాజు బాలసరస్వతి ఒకరు అని తెలిపారు.

దివ్యాంగ విద్యార్థుల క్రీడా పోటీలలో అనకాపల్లి జిల్లా నుండి ఐదుగురు ప్రత్యేక అవసరాలు గల పిల్లలు పాల్గొని ఆరు పతకాలను సాధించి ,అధికారుల చేతుల మీదుగా మెడల్స్ తో పాటు సర్టిఫికెట్లను అందుకోవడం జరిగింది.

అలాగే మన రావికమతం మండలం కొత్తకోట గ్రామానికి చెందిన మానసిక దివ్యాంగ విద్యార్థి మల్లేటి ఆనంద్ 100 మీటర్ల పరుగు పందెంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తృతీయ స్థానం సాధించి బ్రాంజ్ మెడల్ ను, సర్టిఫికెట్ను స్పెషల్ లింక్ భారత్ కమిటీ అధికారులు, రాష్ట్ర విద్యాశాఖ, సమగ్ర శిక్ష అధికారుల చేతుల మీదుగా అందుకోవడం జరిగింది అని అన్నారు.

ఈ క్రీడా పోటీలకు అనకాపల్లి జిల్లా నుండి దివ్యాంగ విద్యార్థులకు కోచ్ గా వ్యవహరించి మన జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చిన మేడివాడ హై స్కూల్ ప్రత్యేక ఉపాధ్యాయుడు బొడ్డు మహాలక్ష్మి నాయుడిని, బుచ్చయ్యపేట ప్రత్యేక ఉపాధ్యాయుడు ఎస్ పోలిరాజుని, పతకాలు సాధించిన దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారులు , జిల్లా సహిత విద్య సమన్వయకర్త బి.శకుంతల మేడం, మండల విద్యాశాఖ అధికారులు అభినందించారు.

ఈ రాష్ట్రస్థాయి దివ్యాంగ విద్యార్థుల క్రీడాపోటీలలో రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి దివ్యాంగ విద్యార్థిని విద్యార్థులు, కోచ్ లుగా ప్రత్యేక ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విశాల్ మార్ట్ సెక్యూరిటీ గార్డ్ బకాయి జీతాలు చెల్లించాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):–** అనకాపల్లి పట్టణంలో గల మల్టీ నేషన్ షాపింగ్ మాల్ విశాల్ మార్ట్ లో సెక్యూరిటీ సర్వీసెస్ లో పనిచేసిన ఈగల రామారావు కి చెల్లించాల్సిన రూ. 3420 బకాయి జీతం చెల్లించాలని, అనకాపల్లి విశాల్ మార్ట్ షాపు ముందు సిఐటియు అనకాపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకులు కనకల అప్పలరాజు మాట్లాడుతూ విశాల్ మార్ట్ యాజమాన్యం సెక్యూరిటీ సర్వీసెస్ తో ఒప్పందంలో భాగంగా సెక్యూరిటీ సేవలు వినియోగించుకుందని, విశాల్ మార్ట్ లో పనిచేసిన ఈగల రామారావుకి 57 రోజులు జీతం చెల్లించకుండా అన్యాయంగా విధుల నుంచి తొలగించారని, జీతాలు చెల్లించాలని పదేపదే తెలియజేసిన విశాల్ మార్ట్ యాజమాన్యం పట్టించుకోలేదని, కార్మిక శాఖ అధికారులు ఎదుట జాయింట్ మీటింగ్ కూడా రాలేదని, విశాల్ మార్ట్ యాజమాన్యం ప్రిన్సిపాల్ ఎంప్లాయర్ గా జీతం చెల్లించాల్సిన బాధ్యత పూర్తిగా ఉందని అయిన జీతం చెల్లించడం లేదని తక్షణమే ఈగల రామారావు జీతాన్ని విశాల్ మార్ట్ యాజమాన్యం చెల్లించాలని, స్పందించిన సెక్యూరిటీ యజమాన్యంపై లేబరాధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈగల రామారావు బకాయి జీతం రూ.34,200 వెంటనే చెల్లించాలని నినదించారు. యాజ మాన్యం స్పందించి వేతనం చెల్లించాలని లేనియెడల భవిష్యత్తు లో షాపు ఎదుట బారీ ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బాధితుడు ఈగల రామారావు, బోడి రాజు, కళ్యాణం, అప్పలనాయుడు, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):–** పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో రికార్డు స్థాయి ఫలితాలను సాధించిన అనకాపల్లి జిల్లాలో అత్యుత్తమ స్థాయిలో 590 కి పైగా మార్కులు సాధించిన జిల్లాలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన తొమ్మిది మంది విద్యార్థులను గురువారం కలెక్టర్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ప్రత్యేకంగా అభినందించి మెమోంటోలను బహుకరించరు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 600 మార్కులకు గాను 590 పైగా మార్కులను ప్రభుత్వ పాఠశాలలో చదివిన తొమ్మిది మంది విద్యార్థులు సాధించడం హర్షించ దగ్గ విషయమన్నారు. జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు, ఆరోపణలు లేకుండా విజయవంతంగా నిర్వహించడంతో పాటు రాష్ట్ర స్థాయిలో ఐదో స్థానం సాధించుటకు కృషి చేసిన జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడును, ప్రధాన ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు.

**కలెక్టర్ అభినందించిన విద్యార్థుల వివరాలు**

పరవాడ మండలం పెద ముసిడి వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఆర్సీ వెంకట జయ 595 మార్కులను సాధించి ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. అచ్చుతాపురం ఏ పీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల విద్యార్థిని కోసూరు మౌనిక 593 మార్కులు,పరవాడ మండలం పెదముసిడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పల్లా అనుష్క 592 మార్కులు, పరవాడ మండలం తానాం ఎం జి పి ఏ పి బి సి రెసిడెన్షియల్ బాలికల పాఠశాల విద్యార్థిని వాసిరెడ్డి వెంకటలక్ష్మి 592 మార్కులు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు రోజు కూలి ఆరు వందలు చెల్లించాలి

### కూలీలకు పనిముట్లు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు పంపిణీ చేయాలి



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):–** అరకు వెళ్లి మండలం మాడగడ పంచాయతీ పరిధిలో సిపిఎం పార్టీ నాయకులు పర్యటిం చారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు చెరువు లో మట్టి పనులు చేపట్టిన కూలీలకు ఉన్న సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేటాయించవలసిన నిధులు క్రమేపి తగ్గించడం వలన కూలీలకు సకాలంలో కూలి అందడం లేదు అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామల అభివృద్ధికి అన్ని రకాల పనులు చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరుగు తుంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో రోడ్లు,తో పాటు చెక్ డ్యాములు, సామాజిక భవనాలు, రచ్చబండ గ్రంథాల యాలు వంటి పనులు చేపట్టడానికి ప్రణాళి కలు రూపొందించి గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని అన్నారు .

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు సరైన గిట్టుబాటు కాకపోవడంతో అనేకమంది వలస కూలీలుగా కొనసాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గునపాలు, తట్టాలు, ఫారాలు సరఫరా నిలిపివేయడంతో పనిచేయడానికి ఇబ్బంది పడుతున్నమని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంపూర్ణంగా అమలు చేసి వలస కూలీలను అరికట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. వేసవి కావడంతో కూలీలకు మజ్జిగ మంచినీళ్లు సరఫరా చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం అనేకమందికి జాబ్ కార్డులలో పేర్లు లేక పని దొరకడం లేదన్నారు జాబ్ కార్డు పొందాలంటే అనేక నిబంధనలు పెట్టడంతో అర్హులైన వారికి జాబ్ కార్డు అందడం లేదు జాబ్ కార్డు లేక అనేకమంది యువతి యువకులు ఉపాధి హామీ పనికి దూరమవుతున్నారు ప్రభుత్వం తక్షణమే స్పందించి కూలీలకు టెంట్ (తారపలు)పారాలు, గునపాలు తట్టాలు ,మజ్జిగ ప్యాకెట్లు, సరఫరా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం.

## సచివాలయ ఉద్యోగ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా అధికారి



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):–** పాయకరావుపేట నియోజకవర్గం కోటఉరట్ల మండలంలో అన్నవరం గ్రామం కి చెందిన రాజేష్ మాకవరపాలెం మండలం జి వెంకటాపురం సచివాలయంలో ఉద్యానవన సహాయకుడిగా పనిచేస్తూ గత శు క్రవారం తాటి చెట్టు పై నుండి పడి మృతి చెందారు. గురువారం జిల్లా ఉద్యానవన అధికారి ప్రభాకర్ ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పి శాఖపరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు అనంతరం ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయ అధికారి శిరీష మరియు సచివాలయ ఉద్యాన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో టాపర్ చొప్ప



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** అనకాపల్లి మండలం దిబ్బపాలెం జడ్పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థి చొప్ప అనిల్ పదో తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 588 సాధించి మండలానికి హైలైట్ గా నిలిచారని హైస్కూల్ హెడ్మాస్టర్ జి ఉమామహేశ్వరరావు తెలిపారు. అనిల్ విజయం పట్ల హెడ్మాస్టర్, గ్రామ సర్పంచ్ పీలా ఉషా అప్పారావు, విద్యా కమిటీ చైర్మన్ కరణం అరుణ సకల తారకేశ్వరరావు కమిటీ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## పదిలో కేజీబీవీ శత శాతం ఫలితాలు



**కోటబొమ్మలి, (విశాఖ సమాచారమ్):–** శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నుండి ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలకు 43 మంది విద్యార్థులు హాజరు కాగా బుధవారం వెల్లడైన ఫలితాల్లో 43 మంది ఉత్తీర్ణులు కావడంతో శత శాతం ఫలి తాలు సాధించింది. కేజీబీవీ ప్రిన్సిపాల్ కింతలి లక్ష్మీ ప్రశాంతి మరియు టీచింగ్ స్టాఫ్ పాస్ అయిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు కేజీబీవీ టెన్త్ విద్యార్థి వి. గౌతమి 600 మార్కులకు గాను 570 మార్కులు సాధించి విద్యాలయం టాపర్గా నిలిచింది. గౌతమి తండ్రి వి. లక్ష్మీనారాయణ తాపీ మేస్త్రి కాగా తల్లి శారద గృహిణి. అత్యధిక మార్కులు సాధించిన గౌతమిని పలువురు అభినందించారు.

## మజ్జిగ పంపిణీ చేసిన ఎస్ఐ వై .తారకేశ్వరరావు



**గొలుగొండ, (విశాఖ సమాచారమ్):–** ఏఎల్ పురం బస్ స్టేషన్ లో మజ్జిగ కృష్ణదేవిపేట సత్య సాయి బాబా ఆరాధన మహోత్సవం సందర్భ గురువారం అల్లూరి సీతారామరాజుఆర్టీసీ కాంప్లెక్స్ లొ సత్య సాయిబాబా ఆశీస్సులు ఉంలాని కృష్ణదేవి పే.ట ఎస్సై వై .తారకేశ్వరరావు చేతుల మీదుగా మజ్జిగ చలివేంద్ర పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రయాణికులకు, ప్రజలులకు కృష్ణదేవపేట సత్య సాయి బాబా కమిటీ సభ్యులు శోంతేన వాసు మాస్టారు , గోలుకొండ రమణ. పల్లి సత్యనారాయణ మాస్టారు. రుత్తల నాని తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు సన్మానం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):–** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా పరవాడ పంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో పారిశుధ్య కార్మికులకు సన్మానం చేశారు. గ్రామ సభలో గ్రామంలో ఉన్న పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పైల రామచంద్రరావు, మాజీ ఉప సర్పంచ్ పోతల అప్పలనాయుడు, బిజెపి నాయకులు కూ%శీ%డ్రపు సోమునాయుడు,, పెద్ద చెరువు ఆయకట్టు దారుల సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాసరావు, చుక్క గోపి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా సమాచారమ్

## అదే రిపీటైతే.. ఆరోసారి ఛాంపియన్ ముంబయే



ఐపీఎల్‌లో తొలుత తడబాటుకు గురికావడం.. ఆ తర్వాత ప్లేఆఫ్స్‌కు చేరుకొన్న జట్లను చూశాం. కానీ, ముంబయి పరిస్థితి అతీతం కాకపోయినా.. ఆ జట్టు ఇలా కష్టపడుతూ ముందుకొచ్చిందంటే టైటిల్‌ను ఎగరేసుకుపోయే ఛాన్స్‌లు ఎక్కువని అర్థం. ప్రస్తుత సీజన్‌లో ముంబయిని చూస్తుంటే ఐదేళ్ల నాటి ఫీట్ గుర్తుకొస్తోంది.. ఇంతకీ ఏంటది? ఒక్కసారి ఇప్పుడీ మార్పు ఎలా సాధ్యమైంది?

సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై ముంబయి ఇండియన్స్ భారీ విజయంతో ఐపీఎల్ 2025 సీజన్ 'ప్లేఆఫ్స్' పోరు రసవత్తరంగా మారింది. నిన్నటివరకూ టాప్-4లో ముంబయి ఉంటుందా? అనే అనుమానాలు ఉండేవి. ఇప్పుడు వాటిని పటాపంచలు చేస్తూ దూసుకొచ్చింది. తిరుగులేదని భావించిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తడబాటకు గురికావడం గమనార్హం. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో గుజరాత్ (12), దిల్లీ క్యాపిటల్స్ (12) తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నాయి. ఇవి చెరో ఎనిమిదేసి మ్యాచులు మాత్రమే ఆడాయి. మిగతా ఆరింట్లో కనీసం రెండు గెలిచినా ప్లేఆఫ్స్ బెర్తు ఖాయం. ముంబయి ఇండియన్స్ 9 మ్యాచుల్లో ఐదు విజయాలు సాధించి 10 పాయింట్లతో మూడో స్థానానికి చేరింది. ఇంకా ఐదు మ్యాచులు ఆడాల్సిఉంది. మూడింట్లో గెలిస్తే ముంబయిని టాప్-4లో లేకుండా చేయడం ఏ జట్టు తరమూ కాదు. ఇప్పుడీ ఫామ్‌ను చూస్తుంటే హార్దిక్ సేనకు పెద్ద కష్టమేం కాదనిపిస్తోంది.

**అప్పుడలా.. ఇప్పుడేం చేస్తారో?**

ఈ సీజన్‌లో ముంబయి తొమ్మిది మ్యాచుల్లో ఐదు విజయాలు నమోదు చేసింది. తొలి ఐదింట్లో ఒకటే గెలుపు. కానీ, ఆ తర్వాత నాలుగుకు నాలుగింట్లో విజయం సాధించి అదరగొట్టేసింది. ఇలా 4 అంతకంటే ఎక్కువ మ్యాచులు వరుసగా గెలవడం 2020 తర్వాత ఇదే కావడం గమనార్హం. అప్పుడు రోహిత్ నాయకత్వంలోని ముంబయి తొలి మూడు మ్యాచుల్లో ఒకటే విజయం సాధించినా.. ఆ తర్వాత వరుసగా ఐదు మ్యాచుల్లో గెలిచింది. లీగ్ స్టేజ్‌లో మొత్తం 9 విజయాలు సాధించి అగ్రస్థానంతో ప్లేఆఫ్స్‌కు వెళ్లింది. చివరికి టైటిల్‌ను కొట్టేసింది. ఇప్పుడు కూడా ఆరంభంలో ఇబ్బందిపడిన ముంబయి వరుస విక్టరీలతో దూసుకుపోతోంది. ఇంకా ఐదు మ్యాచులు ఉన్న నేపథ్యంలో టాప్ ప్లేస్‌కు వెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మళ్లీ '2020' ఫీట్‌ను రిపీట్ చేస్తుందని ఆ జట్టు అభిమానుల అంచనా. ఆరంభంలో కుదురుకోవడానికి సమయం తీసుకున్న ముంబయి ఆటగాళ్లు సరైన 'కూర్పు'తో విజయాలబాట పట్టారనడంలో సందేహం లేదు.

**హిట్‌మ్యాన్.. మిస్టర్ 360**

మొన్నటివరకు పరుగులు చేయడానికి ఇబ్బందిపడిన రోహిత్ (228 పరుగులు) వరుస హాఫ్ సెంచరీలతో ఊపుమీదున్నాడు. సాధారణంగా రోహిత్ బెంచ్‌కే పరిమితం చేయడం చాలా అరుదు. ఈ సీజన్‌లోనూ అతడు ఒక మ్యాచ్ ఆడలేదు. మొదటి ఆరు మ్యాచుల్లో అతడు చేసిన పరుగులు 82 మాత్రమే. కానీ, గత రెండింట్లో 76, 70 పరుగుల చొప్పున సాధించాడు. అదికూడా ఛేదనలో కావడం గమనించాల్సిన అంశం. సాధారణంగా వచ్చీ రావడంతోనే హిట్టింగ్ మొదలుపెట్టి తొలి రెండు ఓవర్లలోనే వికెట్‌ను సమర్పించకుండా మ్యాచ్ తమ చేతుల్లోకి వచ్చేవరకూ క్రీజ్‌లో ఉండటం ముంబయికి సానుకూలాంశం. చెన్నైతో మ్యాచ్‌లో 177 పరుగుల టార్గెట్‌ను ఛేదించే క్రమంలో నాటౌట్‌గా నిలిచాడు. సూర్యకుమార్ యాదవ్ (373 పరుగులు) అత్యధిక పరుగులు చేసి టాప్-3లో కొనసాగుతున్నాడు. తొమ్మిది మ్యాచుల్లోనూ 25ం పరుగులు చేశాడు. ఇలా ఐపీఎల్‌లో ఈ ఫీట్‌ను సాధించిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. రాబిన్ ఉతప్ప (10) ముందున్నాడు. ఇంకా ఐదు మ్యాచులు ఉన్న క్రమంలో సూర్య ఈ ఘనతను తన పేరిట నమోదు చేసుకోవడం పెద్ద కష్టమేం కాదు. ఆరంభంలో రోహిత్ చెలరేగితే.. తర్వాత సూర్య మిగతా పనిని ముగించేస్తున్నాడు. ఇక కెప్టెన్ హార్దిక్ పాండ్య ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టుకు వెన్నెముకగా నిలుస్తున్నాడు.

**బౌలింగ్‌లో పట్టు సాధించి..**

తొలి ఐదు మ్యాచుల్లో ముంబయి బౌలింగ్ ఎక్కువగా ట్రెంట్ బౌల్ట్ (10 వికెట్లు), దీపక్ చాహర్ (8 వికెట్లు), హార్దిక్ పాండ్య పైనే ఆధారపడింది. బౌల్ట్ పవర్‌ప్లేలో వికెట్లు తీసే బౌలరే. కానీ, ఈసారి మాత్రం అనుకొన్నవిధంగా రాబట్టలేకపోయాడు. దీపక్ కూడా ఆరంభంలో ధారాళంగా పరుగులు సమర్పించాడు. పాండ్య (12) మిడిల్ ఓవర్లలో వికెట్లు తీస్తూ కట్టడి చేసేందుకు ప్రయత్నించేవాడు. యువ బౌలర్లు అశ్విని కుమార్ (6), విగ్నేశ్ పుతూర్ (6) కూడా తమ సత్తా చాటారు. ఎప్పుడైతే బుమ్రా (%ఝుంజూతీఞ దీబఎత్రుష్ట్ర%) జట్టులోకి వచ్చాడో.. అప్పట్నుంచి ఇతర బౌలర్లూ స్వేచ్ఛగా బౌలింగ్ చేయడం ప్రారంభించారు. ఈ సీజన్‌లో తాను ఆడిన తొలి మ్యాచ్‌లోనే (ఆర్సీబీపై) బుమ్రా వికెట్ తీయకపోయినా పరుగులు కట్టడి చేశాడు. ఐదు మ్యాచుల్లో ఐదు వికెట్లు తీసినప్పటికీ మంచి ఎకానమీ (7.90)తో బౌలింగ్ చేశాడు. స్పిన్ విభాగాన్ని మిచెల్ శాంట్నర్, విల్ జాక్స్ ముందుకునడిపిస్తున్నారు. ఈ సీజన్‌లో ముంబయి ఎక్కువగా పేస్ పైనే ఆధారపడినట్లు అనిపిస్తోంది. ఇదే వారికి బలంగా మారడం అభిమానులకు సంతోషాన్ని కలిగించేదే.

## టీ20 క్రికెట్.. రోహిత్ శర్మ, జస్‌ప్రీత్ బుమ్రా అదిరిపోయే రికార్డులు

**ఇంటర్నెట్ డెస్క్:** స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, జస్‌ప్రీత్ బుమ్రా టీ20 క్రికెట్‌లో అదిరిపోయే రికార్డులు సాధించారు. ఐపీఎల్ 18 సీజన్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబయి 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ముంబయి బ్యాటర్ రోహిత్ శర్మ (70బీ 46 బంతుల్లో) చెలరేగాడు. దీంతో హిట్‌మ్యాన్ టీ20 క్రికెట్‌లో 12,000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. విరాట్ కోహ్లి తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారత ఆటగాడిగా రోహిత్ రికార్డు సృష్టించాడు. ఓవరాల్‌గా టీ20ల్లో 12 వేల పరుగుల క్లబ్‌లో చేరిన ఎనిమిదో ఆటగాడిగా నిలిచాడు. ప్రస్తుతం హిట్‌మ్యాన్ 12,058 రన్స్‌తో ఉన్నాడు.



సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లోనే ముంబయి పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా ఓ రికార్డు అందుకున్నాడు. హెన్రిచ్ క్లాసెన్‌ను ఔట్ చేయడం ద్వారా టీ20ల్లో 300 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలోనే పొట్టి ఫార్మాట్‌లో వేగంగా (237 ఇన్నింగ్స్‌లు) 300 వికెట్లు తీసిన భారత బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. అంతేకాదు ఐపీఎల్‌లో ముంబయి తరఫున ఎక్కువ (170) వికెట్లు తీసిన బౌలర్‌గా లసిత్ మలింగతో బుమ్రా సమంగా నిలిచాడు.

## నో ఎలా చెప్పాలో తెలిసేది కాదు



పాత్రల ఎంపికలో ఆచితూచి అడుగులేయాల్సిన సమయం వచ్చేసిందని అంటోంది కథానాయిక పూజా హెగ్డే ). కొన్నేళ్లుగా తెలుగులో ఈమె సందడి తక్కువైనా.. తమిళంలో మాత్రం వరుస అవకాశాలతో జోరు చూపిస్తోందీ భామ. ఆమె, సూర్య జంటగా నటించిన చిత్రం 'రెట్రో' కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా వచ్చే నెల 1న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న పూజ.. తన సినీ ప్రయాణం గురించి కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది.

"త్వరలో రాబోయే 'రెట్రో' సినిమా నన్ను పూర్తి భిన్నంగా చూపిస్తుంది. నా సామర్థ్యాన్ని పరీక్షించింది. యాక్షన్, డ్యాన్స్, భావోద్వేగాల కలయికతో రూపొందిన ఈ చిత్రం కచ్చితంగా ప్రేక్షకుల్ని మెప్పిస్తుందనే నమ్మకంతో ఉన్నా. ఈ సినిమా దర్శకుడు మొదటి రోజు స్క్రిప్ట్ కోసం కలవబోతున్నప్పుడు.. నన్ను మేకప్ లేకుండా రమ్మని చెప్పారు. నాకు మేకప్ లేకుండా సహజంగా కనిపించే సినిమాల్లో పనిచేయడమంటే చాలా ఇష్టం. 'రాధే శ్యామ్' సినిమాలో నా నటనలో భావోద్వేగాల్ని చూసి 'రెట్రో'కు సరిగ్గా సరిపోతానని నన్ను తీసుకున్నారట దర్శకుడు".

**యోధుల కథల్లో నటించాలనుకుంటున్నా**

"ఎన్నో విజయవంతమైన చిత్రాలు, వాణిజ్యపరమైన కథలలో భాగమయ్యాను. కానీ ఇప్పటి వరకు బయోపిక్‌లో నటించలేదు. నేను ఇంతక ముందు ఎప్పుడూ చేయని జానర్ ఇది. నాకు ప్రముఖ వ్యక్తుల జీవితాల్లో కంటే.. స్వాతంత్ర్య పోరాట యోధుల కథలలో భాగమవ్వాలని ఉంది. దీంతో పాటు క్రీడా నేపథ్య చిత్రాలలో కూడా నటించాలనుకుంటున్నా. వీటన్నింటితో పాటు మరిన్ని మహిళా ప్రాతినిధ్య కథలు.. స్ఫూర్తిదాయక చిత్రాలను తీసుకురావడానికి దర్శకనిర్మాతలు ప్రయత్నించాలని కోరుకుంటున్నా".

**ఆ పరిస్థితుల నుంచి బయటికొచ్చేశా**

"పదేళ్లకు పైగా చిత్రపరిశ్రమలో రాణిస్తున్న నాకు తమిళ పరిశ్రమ మొదటి చిత్రం ఇచ్చింది. తెలుగు సినిమా నన్ను నటిగా తీర్చిదిద్దింది. ఈ క్రమంలోనే హిందీలో వైవిధ్యమైన పాత్రల్ని ఎంచుకొనే అవకాశం వచ్చింది. ఈ ప్రయాణంలో ఎన్నో అనుభవాలు కొత్త పాఠాలు నేర్చుకున్నా. కానీ కెరీర్ ప్రారంభంలో నాకు ఎలా నో చెప్పాలో తెలియదు. కొంచెం అసౌకర్యంగా అనిపించినా సినిమా చేయడానికి అంగీకరించేదాన్ని. నా అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పడానికి భయపడేదాన్ని. ఇప్పుడా పరిస్థితుల నుంచి బయటికొచ్చేశాను. నేను పోషించగల పాత్రల్ని ధైర్యంగా ఎంచుకోగలుగుతున్నా. ఎంచుకున్న పాత్రలతోనే నేనేంటో తెలుసుకుంటున్నా. ఇంకా ఎన్నో తెలియని కథలలో భాగం కావాలనుంది".

**అప్పుడే తృప్తి**

"ఈ చిత్రపరిశ్రమలో నేనేంటో నిరూపించుకోవడానికి పోరాటే ఓ యోధురాలిని నేను. ఎంచుకున్న వృత్తిలో రాణించడానికి నేను చేయగలిగినదంతా చేస్తాను. సినిమాకు ప్రాణాలను కాపాడే శక్తి ఉందనేది నా అభిప్రాయం. ఓ రోజు మీ మనసు బాగాలేకపోవచ్చు. అలాంటి సమయంలో ఓ స్ఫూర్తిదాయకమైన సినిమా చూస్తే.. అది మీ ఆలోచనల్ని పూర్తిగా మార్చవచ్చు. నేను కూడా నా సినిమాల ద్వారా ఒక్క వ్యక్తిని ప్రేరేపించినా.. తృప్తిగా ఉంటుంది".

## శ్రీకాకుళంలో ఓరా మోటార్స్ కొత్త 3- వీలర్ షోరూమ్ ప్రారంభం



**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):-** ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళంలో ఓరా మోటార్స్ తన తాజా 3- వీలర్ షోరూమ్‌ను గ్రాండ్గా ప్రారంభించినట్లు ప్రకటించడానికి సంతోషిస్తోంది. ఈ కొత్త షోరూమ్ స్థిరమైన చలనశీలతను ప్రోత్సహించడానికి మరియు ఆంధ్ర అంతటా దాని అడుగుజాడలను విస్తరించడానికి కంపెనీ కొనసాగుతున్న నిబద్ధతలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. వైజాగ్ మరియు విజయనగరంలో మా విజయవంతమైన విస్తరణ తర్వాత, మేము ఇప్పుడు శ్రీకాకుళంకు మా ఉనికిని విస్తరించడానికి సంతోషిస్తున్నాము. ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం, ఏప్రిల్ 23, 2025న, డో.నెం. ఎ1 నుండి ఎ4, పద్మావతి కళ్యాణ మండపం భవన్, పెద్దపాడు రోడ్, శ్రీకాకుళం- 532401 వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి శ్రీ కింజరాపు రామ్ మోహన్ నాయుడు, ఎంపీ పౌర విమానయాన మంత్రి, గౌరవ అతిథి శ్రీ గోండు శంకర్, ఎమ్మెల్యే హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ జోనల్ హెడ్ శ్రీ మహేష్ తివారీ మరియు పియాజియో వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ జోనల్ హెడ్ సర్వీస్ శ్రీజ వెంకటేశ్వరరావు ఉన్నారు. ఓరా మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పిల్లి కృష్ణకాంత్ మరియు డైరెక్టర్ శ్రీ అడుసుమల్లి జానకి రామ్ కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. శ్రీకాకుళం షోరూమ్ ఓరా మోటార్స్ యొక్క తాజా శ్రేణి వినూత్నమైన మరియు ప్రయాణీకులకు అనుకూలమైన 3-చక్రాల వాహనాలను ప్రదర్శిస్తుంది, వీటిలో ఇవి ఉన్నాయి: -ఏప్ డిఎక్స్ క్లాసిక్ ప్యాసింజర్ -ఏప్ ఎల్డీఎక్స్ కార్గో (లగేజ్) - ఏప్ ఎల్డీఎక్స్ ం క్లాసిక్ కార్గో (లగేజ్) ఓరా మోటార్స్ పర్యావరణ అనుకూల రవాణా పరిష్కారాలను అందించడానికి మరియు ఆంధ్ర అంతటా వినియోగదారులకు దాని పరిధిని విస్తరించడానికి అంకితభావంతో ఉంది. శ్రీకాకుళంలోని కొత్త షోరూమ్ ఈ శాశ్వత లక్ష్యానికి నిదర్శనం.

## గంజాయి వినియోగంతో సమాజానికి చేటు

### జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** గంజాయి వినియోగంతో సమాజానికి చేటని గంజాయి నిర్మూలన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. జిల్లాలో గంజాయి తగ్గుముఖం పట్టిందన్నారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గంజాయి సాగు నిర్మూలన పై ఈగల్, పోలీస్, వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, ఉద్యానవన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఐసిడిఎస్, డ్వమా, డి. ఆర్. డి. ఏ అధికారులతో గంజాయి నిర్మూలన, ప్రత్యామ్నాయ పంటలపై గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి నిర్మూలన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలు, ఉన్నత పాఠశాలలో గంజాయి వినియోగంపై కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. కళాశాలల్లో అవగాహనా సదస్సులు, డి ఎడిక్షన్ సెంటరుకు ఎంత మంది వచ్చారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గంజాయి సాగు చేసే రైతులు, సరఫరాదారులు పై ప్రత్యేక దృష్టి పెట్టి అటువంటి వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. గంజాయి విడిచి పెట్టిన రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, స్వయం ఉపాధి పథకాలు, బ్యాంకు రుణాలు, పశువులు, మేకలను మంజూరు చేయాలని స్పష్టం చేసారు. పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలలో ఎన్ని ఫిర్యాదులు వచ్చాయని ఆరా తీసారు. గంజాయి నిర్మాలనపై గ్రామ స్థాయిలో బృందాలను ఏర్పాటు చేస్తామన్నారు. 15 వేల ఎకరాలల్లో నీడ తోటలు, పండ్ల తోటలు పెంపకానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పది ఫెయిలైన విద్యార్థులతో సప్లమెంటరీ పరీక్షలకు ఫీజులు కట్టించాలని సూచించారు.

వారపు సంతల్లో గంజాయిపై అవగాహనా శిబిరాలు నిర్వహించాలని చెప్పారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా వారి స్థిర, చరాస్తులను జప్తు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. గంజాయి స్మగ్లర్లకు గిరిజన గ్రామాల్లో ఆశ్రయం కల్పించడం నేరమని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 221 గ్రామాల్లో గంజాయి సాగు నిర్మూలనపై అవగాహనా సదస్సులు నిర్వహించామన్నారు. పక్క మార్చి నెలలో 9 మందిపై కేసులు నమోదు చేసి 782 కేజీల గంజాయిని పట్టుకున్నామన్నారు. బస్టాండ్లలో పటిష్టమైన నిఘా పెట్టామని చెప్పారు. జాతీయ విద్యా విధానాన్ని సక్రమంగా అమలు చేయాలన్నారు. అనంతరం గంజాయి నిర్మూలనపై రూపొందించి గోడ పత్రికలను అధికారులు ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్ సౌర్యమన్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ (వర్చువల్) జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీరావు, గృహ నిర్మాణ శాఖ ఇ ఇ బి. బాబు, డి ఎస్ ఓ, వెంకటరావు, ఈగల్ ఇన్స్పెక్టర్ ఎస్. రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్ అవిశ్వాస తీర్మానంపై చర్చ

### కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్, రూరల్ అధ్యక్షులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, సౌత్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు, అర్బన్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి ఎమ్మెల్యే శ్రీ రమేష్ బాబు గారి ఆదేశాల మేరకు జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ వసంత లక్ష్మి ఆధ్వర్యంలో టీవిఎంసి కార్పొరేటర్లతో సీతంపేట పార్టీ కార్యాలయంలో ముఖ్య సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఈ నెల 26వ తారీఖున జరిగే డిప్యూటీ మేయర్ ఎన్నిక సంబంధించి పలు అంశాలపై ప్రస్తావించారు. డిప్యూటీ మేయర్ అవిశ్వాస తీర్మానంపై చర్చించారు. ఈ అవిశ్వాస తీర్మానంలో జనసేన పార్టీ 14 మంది కార్పొరేటర్ లు, ఎమ్మెల్యేలు తప్పనిసరిగా పాల్గొనవలెనను సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవ జీవీఎంసీ కార్పొరేటర్లు గోవింద్ రెడ్డి, మూర్తి యాదవ్, మేరీ జోన్స్, సాదిక్, కందుల నాగరాజు, ఉషశ్రీ, కామేశ్వరి, సూర్య కుమారి, వంశీ రెడ్డి, బెహరా భాస్కర్ గారు , ఆళ్లలీలావతితో పాటు యలమంచిలి ఎమ్మెల్యే పెద్దలు విజయ కుమార్ పాల్గొన్నారు.

## సమాజాన్ని జాగృతం చేసే సందేశాత్మక చిత్రమే 'నేనెవరు'

### స్టార్ట్ మేకర్ సత్యానంద్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** సమాజాన్ని జాగృతం చేస్తూ, వ్యవస్థను మంచి మార్గంలో నడిపించే దృక్పథం తో నిర్మితమౌతున్న 'నేనెవరు' చిత్రం విజయవంతం కావాలని స్టార్ట్ మేకర్ సత్యానంద్, ప్రముఖ విద్యా వేత్త ఆల్వార్ దాస్ విద్యాసంస్థల అధినేత సుంకరి రవీంద్ర అకాంక్షించారు. జై చిరంజీవి మూవీ మేకర్స్ బేనర్ పై సరికొండ మల్లేష్ సమర్పణ లో తన్నీరు చిరంజీవి రచన, దర్శకత్వం లో రూపొం దుతున్న ప్రొడక్షన్ నెంబర్ 2, నేనెవరు చిత్రం ఎంవీపీ సెక్టర్ సిక్స్ వెంక టేశ్వర స్వామి ఆలయం లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా మొదటి సన్నివేశానికి సత్యానంద్, రవీంద్ర క్లాప్ కొట్టి ప్రారంభించారు. అనంతరం హీరోయిన్ దీపికా డైలాగ్ తో షూటింగ్ కొనసాగింది. ఈ నేపథ్యంలో సత్యానంద్, సుంకరి రవీంద్ర మీడియతో మాట్లాడుతూ నేనెవరు చిత్రం వినూత్న రీతిలో అన్ని వర్గాల ప్రేక్షకులు ఆదరించే చిత్రంగా రూపొందు తుందన్నారు. దర్శక,నిర్మాతలు రెండు కళ్లుగా చిత్రాన్ని సమాజశ్రేయస్సు కోసం నిర్మించడం అభినందించక తప్పదని ప్రశంశించారు. ఇటువంటి చిత్రాలను ప్రేక్షకులు అందరిస్తారని అన్నారు. నిర్మాత అండేకార్ జగదీష్,దర్శకుడు చిరంజీవి మాట్లాడుతూ ఓ అనాధ తన జీవితంలో సాధించిన విజయమే నేనెవరు చిత్రమన్నారు. ఈ చిత్రం లో ఓ అనాధ జీవితంలో భిన్నమైన అంశాల విజయమే చిత్ర సారాంశం గా వివరించారు. ఈ చిత్రం లో హీరో, హీరోయిన్ లుగా అభిలాష్, సాయిచరీష్ దీపికా, సోనాక్షి తో పాటు సీనియర్ నటులు సాయికుమార్, తనికెళ్ళ భరణి, జబర్దస్త్ రాజమౌళి, కనకవ్వ,ప్రముఖ పాప్ సింగర్ జానులిరి నటిస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో సహ నిర్మాత భూలక్ష్మి తదితరులు

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123, vspnews4@gmail.com